ప్రజాశక్తి

గురువారం 05 సెప్టెంబర్ 2024 1

అనంతపురం శ్రీ సత్యసాయి





నేటి నుంచి దులీప్ ట్రోఫీ

◆ సి,డి జట్ల మధ్య తొలి మ్యాచ్ ◆ ఆర్డీటీలో ఏర్పాట్లు పూర్తి



ఆర్డీటీ క్రీడా మైదానంలో ప్రాక్టీస్ చేస్తున్న క్రీడాకారులు

వార్త 4లో


నిరవధిక సమ్మెలోకి తాగునీటి సరఫరా కార్మికులు

పెండింగ్ వేతనాలు, ఇతర న్యాయైన సమస్యల పరిష్కారం కోరుతూ ఉమ్మడి జిల్లాలోని శ్రీసత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా కార్మికులు సమ్మెలోకి వెళ్తున్నట్లు ప్రకటించారు. బుధవారం అర్ధరాత్రి జీవరో అవర్ నుంచి సమ్మెలోకి వెళ్తున్నామని తెలియజేశారు. బుధవారం నాడు అధికారులతో జరిపిన చర్చల్లో సమస్యల పరిష్కారంపై స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో సమ్మెలోకి వెళ్తున్నట్లు నిర్ణయించి డిఆర్ఒకు తెలియజేశారు. సమ్మె నోటీసు ఇచ్చిన విధంగానే గురువారం నుంచి నిరవధిక సమ్మె కొనసాగుతుందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు తెలిపారు.

వార్త 7లో







ప్రజా ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

డిఎల్‌డిఒ వి.శంకర్ హెచ్చరిక

ప్రజాశక్తి -కుందుర్పి

ప్రజల సమస్యలపై అందిన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేస్తే అధికారులపై కఠిన చర్యలు తప్పవని కళ్యాణదుర్గం డివిజనల్ లెవెల్ అభివృద్ధి అధికారి వి.శంకర్ హెచ్చరించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాల యంలో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'పీపుల్స్ గ్రీవెన్స్ ప్రొడ్యూసర్ సిస్టం' ద్వారా అందిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. కాల పరిమితి లోపు లబ్ధిదారు లు సంతృప్తి చెందేలా పరిష్కరించాలన్నారు. గ్రామ సచివాలయ సిబ్బంది హాజరు, పనితీరును ప్రగతి నివేదికల ఆధారంగా పరిశీలించారు. సచివాలయం ద్వారా అందిస్తున్న వివిధ సేవలపై సమీక్షించారు. జలజీవన్ మిషన్‌కు సంబంధించి పల్స్ సర్వే, ఫీవర్ సర్వేల ప్రగతి, తాగునీటి ట్యాంకుల శుభ్రత, క్లోరినేషన్, కాలువల్లో పూడిక తీత, తదితర కార్యక్రమాల్లో ప్రగతిని సమీక్షించారు. మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మలేరియా, చికెన్‌గున్యా, డెంగీ, తదితర వ్యాధులకు కారణమయ్యే దోమల నివారణ కు చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని అందుకు సంబంధించిన యాప్‌లో వెల్ఫేర్ అసిస్టెంట్లు ఎప్పటికప్పుడు ఫొటోలు అవ్‌లోడ్ చేయాలన్నారు. మండల వ్యాప్తంగా పింఛన్ల పంపిణీలో 99.39 శాతం సాధించారని సిబ్బందిని అభినందించారు. అలాగే కరిగానిపల్లి పంచాయతీ కార్యదర్శి రాజేష్, కుందుర్పికి చెందిన అపర్ణ, బెస్తరపల్లికి చెందిన హరినాథ్‌ను డిఎల్‌డిఒ సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జి.లక్ష్మీనరసింహ, తహశీల్దార్ శ్రీనివాసులు, డాక్టర్ అనూష దేవి, ఎపిఒ ఓబిరెడ్డి, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వైద్య, ఉపాధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పింఛన్ల పంపిణీలో ఉత్తమ సేవలందించిన రాజేష్, అపర్ణ, హరినాథ్‌లను సన్మానించిన డిఎల్‌డిఒ వి.శంకర్, మండల స్థాయి అధికారులు

మైనింగ్ దొంగలపై సిబిఐ డైరెక్టర్‌కు 'కాపు' ఫిర్యాదు

ప్రజాశక్తి-డి.హీరేహాల్

మండలంలో ఉన్న ఓబుళాపురం మైనింగ్ కంపెనీ గనుల నుంచి కొందరు టిడిపి నాయకులు అక్రమంగా స్థానిక స్పాంజ్ ఐరన్ పరిశ్రమలకు తరలిస్తూ కోట్లాది రూపాయలు దోచేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి సిబిఐ డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన లేఖను సిబిఐ డైరెక్టర్‌కు పంపినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ విషయమై గతంలో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయగా చిన్న చిన్న దొంగతనాలు చేసిన వారిపై చర్యలు తీసుకున్నారే కానీ కోట్లాది రూపాయల విలువ చేసి ఇనుప ఖనిజాన్ని అక్రమంగా తవ్వి తీసుకెళ్తున్న టిడిపి అధినాయకులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై మైన్స్ అండ్ జియాలజీ, తదితర శాఖల అధికారులపై హైకోర్టుకు వెళ్లి వారిపై న్యాయబద్ధమైన చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు చేస్తానని ఆయన తెలిపారు. ఇకనైనా స్థానిక సంబంధిత అధికారులు స్పందించి అక్రమ మైనింగ్‌ను అరికట్టాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఆయన తెలిపారు.

టిడిపి, వైసిపి శ్రేణుల ఘర్షణ

ప్రజాశక్తి-డి.హీరేహాల్

మండలంలోని కళ్లెం గ్రామంలో మంగళవారం రాత్రి టిడిపి, వైసిపి శ్రేణుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఇందులో పలువురికి తీవ్ర గాయాలు కాగా ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. గ్రామంలో రోడ్డు దాటుతున్న ఓ వృద్ధుడిని అటుగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఇది గమనించిన అక్కడే ఉన్న టిడిపి నాయకులు ఆటో రాజు, ఆనంద్‌కుమార్‌స్వామి వృద్ధుడిని ఆటోలో ఎక్కించుకొని రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తుండ గా వైసిపి నాయకులు ఆటోకు అడ్డంగా వచ్చారు. దీంతో టిడిపి నాయకులు వారిని అడ్డు తప్పుకోండి అనడంతో ఘర్షణ చోటుచేసుకుంది. ఘర్షణలో టిడిపి నాయకులు రాజు, ఆనంద్‌కుమార్, ఓబులేసు, వైసిపి నాయకులు జయరామ్, రాజు, ఓబన్న తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో రాజు, జయరామ్, ఆనంద్‌కుమార్‌స్వామి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ గురుప్రసాద్‌రెడ్డి కళ్లెం గ్రామం వెళ్లి ఘర్షణకు పాల్పడిన ఇరు వర్గాలపై కేసు నమోదు చేసి విచారిస్తు న్నట్లు తెలిపారు. గాయపడిన వారిని రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

వరద బాధితుల కోసం బుధవారం ఎస్‌విఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీధర్ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. ప్రభుత్వ కార్యాలయాల్లో విరాళా లు సేకరించగా ఆర్‌డిఒ రాణిసుష్మిత విరాళం అందజేశారు. అలాగే తహశీల్దార్, హౌసింగ్, జూనియర్ కళాశాల, తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో పెద్ద ఎత్తున విరాళ సేకరణ కార్యక్రమం చేపట్టారు. వారం రోజులు పాటు ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలు, పాఠశాలలు, వ్యాపార దుకాణాలు, ప్రధాన రహదారులు, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో విరాళాలు సేకరించి వరద బాధితులకు పంపనున్నట్లు కో ఆర్డినేటర్ తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం శేషయ్య, సూర్య, నాగిరెడ్డి, శ్యామ్‌ప్రసాద్, గురుమోహన్, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



వరద బాధితుల కోసం ఎస్‌విఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు విరాళం ఇస్తున్న ఆర్‌డిఒ రాణిసుష్మిత



అభయ ఫౌండేషన్ సిబ్బందికి చెక్కు అందజేస్తున్న దేవినేని ధర్మతేజ

యువత అభ్యున్నతే లక్ష్యం

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

యువత అభ్యున్నతే లక్ష్యమని దేవినేని ధర్మతేజ పేర్కొన్నారు. అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మార్కెట్ యార్డ్‌లో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్ర మాన్ని ప్రారంభించారు. స్వయం ఉపాధిలో భాగంగా డ్రైవింగ్, మొబైల్ రిపేరీ, టైలరింగ్, బ్యూటీషి యన్, తదితర వాటిలో నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చేందుకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సహకారంతో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న యువతీ, యువకులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటికే వివిధ గ్రామాల నుంచి సుమారు వంద మందికి పైగా యువతీ, యువకులు శిక్షణ పొందేందుకు పేర్లు నమోదు చేసుకున్నార న్నారు. ఈ సందర్భంగా అభయ ఫౌండేషన్ సిబ్బందికి మొదటి నెలకు సంబంధించిన రూ. 1.75 లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ బిక్కి రామలక్ష్మి, మాజీ కౌన్సిలర్ అరవింద్, రాజశేఖర్, డిష్ మురళి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.



విలువలు బడికి హాజరైన విద్యార్థులు

గ్రామాల్లో 'విలువల బడి' ప్రారంభం

ప్రజాశక్తి- కుందుర్పి

మండలంలోని కృష్ణాపురం, నిజవల్లి గ్రామాల్లో బుధవారం సహజ క్రాంతి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఎస్‌కె.లెనిన్‌బాబు విలువలు బడిని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రెండేళ్లుగా విలువల బడి విద్యార్థుల్లో ఉన్నతమైన ఆలోచనలు నింపుతూ వారిని మంచి మార్గంలో నడిపిస్తున్నామని తెలిపారు. మంచి విద్యార్థులుగా, పర్యావరణ పరిరక్షకులుగా, సమాజ సేవకులుగా తీర్దిదిద్దుతున్నామన్నారు. విద్యార్థుల కోసం స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. విద్యార్థుల్లో మంచి మార్పు రావడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆంధ్ర, తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లో అకాల వర్షంతో వరదల్లో నష్టపోయిన ప్రజలను దృష్టిలో ఉంచుకొని విలువల బడి విద్యార్థులు రూ. 60 వేలు పోగు చేసి కలెక్టర్‌కు అందించామని తెలిపారు.

చేనేత కార్మికులపై మంత్రి వ్యాఖ్యలు సరికాదు

ప్రజాశక్తి-రాయదుర్గం

రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి సవితను వెంటనే ఆ పదవి నుంచి తొలగించాలని ఎపి చేనేత కార్మిక సంఘం రాయదుర్గం పట్టణ అధ్యక్షుడు మధు డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు నేతన్న నేస్తం సంక్షేమ లబ్ధి అందజేయాలని కోరుతూ చేనేత కార్మిక సంఘం ప్రతినిధులు మంత్రి సవితకు వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లగా చేనేత కార్మికులను కించపరిచే విధంగా మంత్రి మాట్లాడటం విచారకరం అన్నారు. చేనేత కార్మికులను మందుబాబులతో మంత్రి పోల్చడంపై ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతి చేనేత కార్మికునికి నేతన్న నేస్తం అమలు చేయాలని అప్పటి తెలుగు నాడు కార్మిక సంఘం డిమాండ్ చేసిందని, అయితే నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేనేత కార్మికులను కించపరిచేలా మంత్రి మాట్లాడటం విచారకరం అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం పట్ల ఎలాంటి అవగాహన లేని సవితకు చేనేత జౌళి శాఖ మంత్రి పదవి ఇవ్వడం దురదృష్టకరం అన్నారు. వెంటనే సవితను ఆ మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

ప్రశాంత వాతావరణంలో పండుగ నిర్వహించండి

ప్రజాశక్తి - పరిగి

వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకుని గ్రామాల్లో శాంతిభద్రతలకు సహకరించాలని ఎస్‌ఐ రంగడు యాదవ్ కోరారు. వినాయకుని విగ్రహాలను గ్రామాల్లో ఏర్పాటు చేసుకోవడానికి సింగల్ స్టెప్ ద్వారా అనుమతుల కోసం ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మండప నిర్వాహకులు చూడాలన్నారు. తహశీల్దార్ హసీనాసుల్తానా మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా వినాయక నిమజ్జనంలో నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : వినాయక విగ్రహాల ఏర్పాటు కోసం అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అధికారులు కోరారు. స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్‌ఐ కృష్ణవేణి ఆమె మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు లేకుండా సజావుగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందిచ ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు : వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి అని అధికారులు తెలిపారు. ఈ మేరకు బుధవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ రంగడు యాదవ్

అంతర్ రాష్ట్ర గంజాయి ముఠా అరెస్టు



అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ

ప్రజాశక్తి-హిందూపురం

అంతర్ రాష్ట్ర గంజాయి ముఠా సభ్యులు ఐదుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి ఏడు కేజీలు గంజాయి, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పి వి. రత్న వెల్లడించారు. బుధవారం హిందూపురం పట్టణంలోని అప్ గ్రేడ్ స్టేషన్ లో బిఎస్పి మహేష్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హిందూపురం ప్రాంతంలో గంజాయి సరఫరాతో పాటు విక్రయాలు ఎక్కువ జరుగుతున్నట్లు సమాచారం ఉందన్నారు. దీంతో డిఎస్పి మహేష్ ఆధ్వర్యంలో అప్ గ్రేడ్ స్టేషన్ సిఐ ఆంజినేయులు నేతృత్వంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. పక్కా సమచారంతో హిందూపురం మండలం గోళాపురం పారిశ్రామిక వాడ ప్రాంతంలో దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బలియా జిల్లా మాత్ యోగింద్ర గిరి గ్రామానికి చెందిన సురేందర్ సింగ్ కుమారుడు సుమంత్ కుమార్ సింగ్, ఇదే రాష్ట్రానికి చెందిన ఝాన్సీ జిల్లా చిర్ గాన్ గ్రామానికి చెందిన హీరలాల్ కుమారుడు రజ్జన్, బీహార్ రాష్ట్రం సహర్స జిల్లా చంద్రియన్ గ్రామానికి చెందిన లక్ష్మీకాంత్ కుమారుడు దీపక్ కుమార్, హిందూపురం పట్టణం సడ్లపల్లికి చెందిన వెంకటరెడ్డి కుమారుడు మురళి మోహన్ రెడ్డి, బీహార్ రాష్ట్రం బసంత్ పూర్ జిల్లా సివన్ గ్రామానికి చెందిన రతన్ రాయ్ కుమారుడు కృష్ణ రాయ్‌ను అరెస్టు చేసి వీరి నుంచి 7 కేజీల గంజాయిని, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొన్నామన్నారు. నిందితులను రిమాండ్ కు తరలించామన్నారు. ఈ కేసు చేధింపులో కీలకంగా వ్యవహరించిన సిఐ ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది రాము, రంగా, సునీల్, సత్యనారాయణ, సిబ్బందిని ఎస్పి అభినందించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం రూరల్ మండలం తూమకుంట, గోళాపురం పంచాయతీ పరిధిలోనిఅన్ని గ్రామాల్లోను సీజన్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన అన్ని చర్యలు చేపడుతామని పంచాయితీ సెక్రేటరీ కెంచరాయప్ప అన్నారు. బుధవారం తూమకుంటలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు.

వరద బాధితులకు విరాళాలు అందించండి

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంత ప్రజలను ఆదుకునేందుకు జిల్లాలోని దాతలు ముందుకు రావాలని కలెక్టర్ టిఎస్ చేతన్ కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మానవతా దృక్పథంతో దాతలు ముందుకు రావాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుమేరకు జిల్లాలోని దాతలు ముందుకు రావాలన్నారు. కోస్తా ప్రాంతంలో విపరీతమైన వరదల వల్ల అక్కడి ప్రజలు సర్వం కోల్పోయారని, వారి జీవితాలు కోలుకోలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులలో సాటివారి కోసం ఎవరికి వారు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బ్యాంకు ఖాతా నెంబర్లు డిజిటల్ ప్లాట్‌ఫాం క్యూఆర్ కోడ్ ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ప్రతి బ్యాంకు లోను ప్రభుత్వం నెంబర్లను ఏర్పాటు చేసిందన్నారు. దాతలు బ్యాంకు వారిని సంప్రదించి నగదు రూపంలో లేదా చెక్ రూపంలో సిఎం రిలీఫ్ ఫండ్ కు పంపాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ఘనంగా ఆర్.జె.రత్నాకర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్



గజమాలతో రత్నాకర్‌కు సత్కారం

సత్య సాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్ 54వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆయనకు అభిమానులు, ప్రజాప్రతినిధులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించారు. రత్నాకర్ ఇంటి నుంచి హనుమాన్ టెంపుల్ వరకు రత్నాకర్‌కు పూల వర్షం కురిపించారు. అక్కడ గురవయ్యల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. అక్కడ అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను రత్నాకర్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. పలువురు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, బలిజ సంఘం నాయకులు తొట్ల గంగాధర్, లక్ష్మీపతి, టిడిపి నాయకుడు ఊరు వాకిలి సురేష్, కొత్తపల్లి జయప్రకాష్, జ్యోతి బాబు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పట్టవా..?

ప్రజాశక్తి - బత్తలపల్లి

ఉమ్మడి జిల్లా ప్రజలకు తాగునీటినందిస్తున్న సత్యసాయి తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం రోజుల తరబడి నిరసన తెలుపుతున్న జిల్లా ఉన్నతాధికారులకు గాని, రాజకీయ నాయకులకుగాని పట్టడం లేదా అని ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి జగన్ మారుతి ప్రశ్నించారు. బుధవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని సత్యసాయి వాటర్ ట్యాంక్ వద్ద 14 వ రోజు సత్యసాయి కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు నాయకులు మాట్లాడుతూ ఆరు నెలలుగా కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో 14 రోజులుగా జిల్లావ్యాప్తంగా నీటి సరఫరా నిలుపుదల చేసి వివిధ రూపాలలో కార్మికులు నిరసన తెలుపుతున్నారన్నారు. ఏ రాజకీయ పార్టీ నాయకుడుగాని,జిల్లా అధికారులు గాని వారి నిరసనలను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తాగు నీటి ఫథకానికి నిధులు కేటాయించి కార్మికులను అదుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం బత్తలపల్లిలోని ఎస్సీ కాలనీలో గల డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలనాయకులు, కార్మికులు, ఐఎఫ్‌టియు నాయకులు శంకరయ్య, భాషా, మహబూబ్ భాషా, కేశవ, సద్గురు రామమోహన్, సిద్దయ్య, అనంతయ్య జయరామ్, నరసింహులు, మురగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రవాణాకు అనుమతులున్న వాహనాలనే వినియోగించుకోవాలి

కలెక్టర్ టిఎస్.చేతన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

జిపిఎస్ కలిగి గనుల శాఖ వద్ద నమోదైన వాహనాలనే ఇసుక రవాణాకు అనుమతించాలని కలెక్టర్ టిఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో గనుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గరుడ శాఖ అధికారి రామ్మోహన్, ఆర్‌డిఒ భాగ్యరేఖ, ధర్మవరం డీఎస్పీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక వినియోగదారుల బుకింగ్ రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసే విధంగా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. సాధారణ వినియోగదారులు సొంతంగా వాహనాలను పంపించవచ్చన్నారు. బుకింగ్ సమయంలోనే వినియోగదారులు ప్రభుత్వం అనుమతించిన వాహనాలలో ఇసుక కు వెళతారా లేదా సొంత వాహనం తెచ్చుకుంటున్నారా అనే విషయం తెలపాలన్నారు. దూరాన్ని బట్టి జిల్లా స్థాయి ఇసుక పంపిణీ కమిటీ రవాణా ఛార్జీలు నిర్ణయిస్తారన్నారు. వాహనాలకు ఇసుక రవాణా వాహనం ఉన్న బ్యానర్ కట్టాలని సూచించారు. ప్రతి స్టాక్‌పాయింటు నందు పోలీస్ రెవిన్యూ మైన్స్ అధికారులు ఉండాలన్నారు. రాత్రి సమయంలో ఎలాంటి వాహనాలను అనుమతించరాదన్నారు. చెక్ పోస్టులలో రవాణా వాహనాలను తనిఖీలు నిర్వహించాలన్నారు. రోజుకు 80 వాహనాలనే అనుమతించాలన్నారు. ఇసుక రవాణా చార్జీలు వినియోగదారులకు భారం కాకుండా చూడాలన్నారు. నిర్ణీత ధర కంటే అధికంగా ధర తీసుకుంటే కఠిన చర్యను తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో పిబిసి డ్యాం ఈఈ రాజశేఖర్, జల వనరుల శాఖ ప్రతినిధి మల్లికార్జున, ఎస్ నాగరాజు, నరేష్, ధర్మవరం ఆర్డీవో వెంకట సాయి రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ మల్లికార్జునప్ప, ఆర్‌టిఒ కరుణ సాగర్ రెడ్డి, డిఎస్పి, సిఐలు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో హోంగార్డు మృతి

ప్రజాశక్తి - బత్తలపల్లి

బత్తలపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డ్ నల్లపు ఆంజనేయులు(54) బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. ముదిగుబ్బ మండలం దొరిగిల్లు గ్రామానికి చెందిన ఆంజనేయులు 30 సంవత్సరాలుగా పలు పోలీస్ స్టేషన్లలో హోంగార్డుగా విధులు నిర్వర్తించాడు. మంగళవారం యధావిధిగా విధులకు హాజరై రాత్రి స్వగ్రామానికి వెళ్ళాడు. బుధవారం తెల్లవారుజామున తన స్వగృహంలో నిద్రిస్తూ గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలిసిన ధర్మవరం డీఎస్పీ శ్రీనివాసులు, ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్, బత్తలపల్లి ఎస్ఐ పి. శ్రీనివాసులు, ఎఎస్ఐ సోమశేఖరమూర్తి, హెడ్ కానిస్టేబుల్ గంగాధర్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ చంద్రశేఖర్, ఎఆర్ ఎఎస్ఐ శామీర్,బత్తలపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు మృతదేహం వద్ద నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని కుటుంబానికి తక్షణ సాయంగా ధర్మవరం డీఎస్పీ శ్రీనివాసులు రూ.10వేలు, హోంగార్డ్స్ అసోషియేషన్ తరుపున రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ చంద్రశేఖర్ రూ. 10వేలు అందజేశారు. మృతునికి భార్యతో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

మొక్కలు పంపిణీ

ప్రజాశక్తి - కొత్తచెరువు

సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ 54వ జన్మదిన వేడుకలు సందర్భంగా మండల కేంద్రంలో మానవ హక్కుల సంఘం నాయకులు భాస్కర్‌నాయుడు, యోగా గురువు రాఘవేంద్ర రాజు ఆధ్వర్యంలో 2వేల మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు రాఘవేంద్ర రాజు, సౌత్ ఇండియన్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాధర్, రామకృష్ణయ్య, నాగేంద్ర, సభ్యులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు టీచర్స్‌డే

కొత్తచెరువు : ఉపాధ్యాయుల దినోత్సం సందర్భంగా పుట్టపర్తి మండలం జగరాశిపల్లి వద్ద ఉన్న మంగళకర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆవరణంలో సత్యసాయి జిల్లా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు డీఈవో మీనాక్షి తెలిపారు. ఉపాధ్యాయులకు పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమం ఉంటుందన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

వరద బాధితులకు సాయం చేయండి

ప్రజాశక్తి - ఓబుళదేవరచెరువు

వరద బాధితులకు సాయం చేయాలని మండలంలో పనిచేస్తున్న గ్రామ సచివాలయ ఉద్యోగులు కోరుతున్నారు. ఈ మేరకు వారు వరద బాధితుల సహాయార్థం తమ వంతు విరాళాలు సేకరించారు. బుధవారం మండలకేంద్రంలో విరాళాలను సేకరించారు. కార్యక్రమంలో సెక్రటరీ రామలింగారెడ్డి, సలీం, హరి, జయప్రకాష్, చౌడప్ప, శివ, తేజస్విని, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

పొలంబడి

తలుపుల: మండలంలోని గొల్లపల్లి తండాలో పొలంబడి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. భూసార పరీక్షలు, ఎరువుల వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ, వ్యవసాయాధికారి షాదాబ్, రైతులు పాల్గొన్నారు.

రైతులకు మామిడి మొక్కలు పంపిణీ

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

మండలంలోని మల్లాకాల్వ గ్రామంలో ప్రభుత్వ సబ్సిడీ తో అందించిన మామిడిమొక్కలను ఎంపిడిఒ అబ్దుల్‌నబీ రైతులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి మొక్కల పెంపకానికి ప్రభుత్వం మూడేళ్ళ వరకు సబ్సిడీలు ఇస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది. స్థానిక రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతిపై హర్షం

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

జిల్లాలో తహశీల్దార్లుగా పనిచేస్తున్న ముగ్గురికి డిప్యూటీ కలెక్టర్లుగా ఉద్యోగోన్నతి రావటం పట్ల ఎపిఆర్ఎస్ఎ జిల్లా అధ్యక్షులు మధు, కార్యదర్శి మైనుద్దీన్ హర్షం వ్యక్తం చేశారు. పుట్టపర్తి తహశీల్దార్ అనుపమ, రొద్దం నాగేంద్ర, చిలమత్తూరు ఆనంద్ డిప్యూటీ కలెక్టర్లుగా ఉద్యోగోన్నతి పొందడం హర్షదాయకమన్నారు.



విరాళాలు సేకరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

వరద బాధితులకు అండగా నిలుద్దాం

వజ్రకరూరు : వరద బాధితులకు చేతనైన సాయం చేసి అండగా నిలుద్దామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్ధార్థ పిలుపునిచ్చారు. ఈమేరకు బుధవారం ఉరవకొండ మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ వరదల్లో చిక్కుపోయిన మన తోటి వారి కోసం ఎస్ఎఫ్ఐ చేస్తున్న ఫండ్ కంపెనీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మనకు వీలైనంత మొత్తాన్ని పంపుదామన్నారు.

'ఉపాధి' పనులు కల్పించాలి : ఎంపిడిఒ

పుట్లూరు : మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కల్పించాలని ఎంపిడిఒ యోగానందరెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో ఉపాధి పనులు కల్పించాలన్నారు. అదేవిధంగా అవెన్యూ ప్లాంటేషన్ చెట్లను నాటాలని టీఏలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ కేశవులు టిఎలు, తదితరులు పాల్గొన్నారు.

యల్లనూరు : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎపిడి వెంకటరత్నం, ఎంపిడిఒ వీరరాజు ఆధ్వర్యంలో బుధవారం ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా చిన్న, సన్నకారు రైతులకు పండ్ల మొక్కల పెంపకంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ షబ్బీర్, ఇసి ఓబులు, టెక్నికల్ అసిస్టెంట్లు శంకర్, శ్రీనివాసులు, ప్రతాప్, అడిల్ బాషా, జయరామ్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మట్టి గణపయ్యలనే పూజిద్దాం

యాడికి : మట్టి వినాయక ప్రతిమలనే పూజిద్దామని పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ నాగేంద్ర పిలుపునిచ్చారు. ఈమేరకు బుధవారం మండల కేంద్రంలో మట్టి వినాయకులపై అవగాహన కల్పించేందుకు స్టార్ పారడైజ్ హైస్కూల్ విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ రసాయనాలతో చేసిన విగ్రహాలను వాడటం వల్ల భూ కాలుష్యం, నీటి కాలుష్యం పెరిగి పోతాయన్నారు. కాలుష్య ప్రభావం ప్రాణులపై పడే అవకాశం ఉందన్నారు. కాలుష్యం పెరిగిపోతే మనుషుల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందన్నారు. మట్టితో తయారు చేసిన విగ్రహాలు, సహజ రంగులతో చేసిన విగ్రహాలను వాడటం వల్ల పర్యావరణానికి ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. కావున మట్టితో చేసిన వినాయకులనే పూజించాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వినాయక చవితిని ప్రశాంతంగా చేసుకోవాలి



మాట్లాడుతున్న తహశీల్దార్ నాగరాజు

యల్లనూరు : వినాయక చవితి వేడుకలను మండలవ్యాప్తంగా ప్రజలు ప్రశాంతంగా చేసుకోవాలని తహశీల్దార్ నాగరాజు సూచించారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు వినాయక చవితి పండుగను ఎలాంటి సమస్యలు లేకుండా జరుపుకోవాలన్నారు. అలాగే మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. గొడవలు పడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

2023 ఖరీఫ్, రబీ బీమా ప్రకటించాలి

మోటార్లకు మీటర్ల బిగింపును ఉపసంహరించాలి
9వతేదీ నుంచి నిరసనలు
రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రైతులకు 2023 ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించిన బీమా సొమ్మును తక్షణమే ప్రకటించాలని ఏపి రైతుసంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తరిమెల నాగరాజు, ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని గణేనాయక్ భవన్‌లో ఉన్న రైతుసంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా రైతులు తీవ్ర కష్టాల్లో కూరుకుపోయారన్నారు. ఈనేపథ్యంలో రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం 2023 ఖరీఫ్, రబీ బీమా సొమ్మును అందించాలన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రూ.20వేలు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. 22 జీవో రద్దు చేసి వ్యవసాయానికి కొనసాగించాలని, జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి ప్రతి ఎకరాకూ సాగునీరు ఇవ్వాలని, రూ.2 లక్షల వరకూ రైతు రుణాలు రద్దు చేయాలని, వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగింపును ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వమే టమోటా మార్కెట్ ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, భూ యజమాని సంతకంతో పని లేకుండా వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ఈనెల 9వతేదీ నుంచి 23వతేదీ వరకూ గ్రామ, మండల కార్యాలయాల వద్ద రైతుసంఘం ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టి రైతులతో సంతకాలు సేకరించనున్నట్లు వివరించారు. 25న కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.శివారెడ్డి, విరూపాక్షి, రాజా రామిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులు, నల్లప్ప, సంగప్ప, పోతులయ్య, బి.చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటకొండ చిదంబరమ్మ, రమేష్, నారాయణరెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న
రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి

నాణ్యమైన విత్తనంతో అధిక దిగుబడులు : ఏడిఎ

ప్రజాశక్తి-గార్లదిన్నె

రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకుని పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు పొందవచ్చని వ్యవసాయ శాఖ ఏడిఎ శైలజా తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కల్లూరు రైతు సేవాకేంద్రంలో మండల వ్యవసాయ శాఖ అధికారి పి.సోమశేఖర్‌తో కలిసి గ్రామీణ విత్తనోత్పత్తి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విత్తనశుద్ధి, ఆవశ్యకత, సమగ్ర సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటల దిగుబడిలో 30శాతం దిగుబడి విత్తన ఎంపికలో ఉంటుందన్నారు. వరి పంటను సాగు చేసే రైతులు నాటేటప్పుడు కొనలు తుంచి నాటాలని, తూర్పు, పడమర దిశగా కాలిబాటలు వదులుకోవాలని సూచించారు. పంట నారు దశలోనే సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే పురుగులు, తెగుళ్ల నుండి పంటను కాపాడుకోవచ్చన్నారు. వరి సాగులో అధికంగా యూరియా వేయడం వల్ల తెగుళ్లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. వేరుశనగ పంటలో విత్తన సుద్ధని ట్రైకోడెర్మా విరిడితో చేయడం వల్ల ఎండు తెగులు, కాండంకుళ్లు తెగులను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీడ్ విలేజ్ ప్రోగ్రాం ఎఒ శ్రీనివాస్, రైతు సేవా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏడిఎ శైలజా

24మంది అధ్యాపకులకు ఉత్తమ అవార్డులు

నేడు జెఎన్‌టియులో ప్రదానం

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు పరిధిలో 24 మంది అధ్యాపకులకు వర్సిటీస్థాయి ఉత్తమ అధ్యాపకుల అవార్డుకు ఎంపిక చేస్తూ ఇన్‌ఛార్జి ఉపకులపతి హెచ్.సుదర్శన్‌రావు ఆదేశాల మేరకు అకడమిక్ ప్లానింగ్ డైరెక్టర్ ఎస్‌వి.సత్యనారాయణ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇంజినీరింగ్‌లో ప్రయివేట్ ఇంజరింగ్ కళాశాల్లో ప్రతిభ కనబరిచిన 14 మంది, వర్సిటీ కళాశాల్లో ప్రతిభ కనబరిచిన ఐదుగురు, వివిధ విభాగాల్లో చేసిన పరిశోధనలకు హక్కు సాధించిన ఐదుగురిని ఉత్తమ అధ్యాపక అవార్డులకు ఎంపిక అయ్యారు. పేటెంట్స్ కింద సివిల్ ఇంజరింగ్‌లో హెచ్.సుదర్శనరావు, వైశాలి ఘోర్పడే, సి.శశిధర్, అరుణా మస్తాని, కెమికల్ ఇంజినీరింగ్ మురళి ఎంపికయ్యారు. అదేవిధంగా వర్సిటీ కళాశాల్లో వర్సిటీ రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, ఇసిఇ విభాగంలో సీనియర్ ఆచార్యులు వి.సుమలత, గణిత విభాగం నుంచి కె.జయలక్ష్మీ, కెమికల్ ఇంజినీరింగ్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎం.కళ్యాణ్‌కుమార్, కలికిరి ఇంజినీరింగ్ కళాశాల ఫిజిక్స్ విభాగం నుంచి కె.త్యాగరాజన్ ఎంపికైనట్లు తెలిపారు. వీరికి గురువారం సాయంత్రం అనంతపురం జెఎన్‌టియు పరిపాలన భవనంలోని ఆర్యభట్ట ఆడిటోరియంలో నిర్వహించనున్న గురుపూజోత్సవ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఉపకులపతి అవార్డులు ప్రదానం చేయనున్నారు.



అవార్డులకు ఎంపికైన కళ్యాణ్ కుమార్, త్యాగరాజన్, వి.సుమలత, ఎస్.కృష్ణయ్య, కె.జయలక్ష్మి



విత్తనాలు పంపిణీ చేస్తున్న అధికారులు

ప్రత్యామ్నాయ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

ప్రభుత్వం 80శాతం సబ్సిడీతో పంపిణీ చేస్తున్న ప్రత్యామ్నాయ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్యాంసుందర్‌రెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని సచివాయలం-4లో రైతు సేవాకేంద్రం ఇన్‌ఛార్జి అనూషాతో కలిసి దరఖాస్తు చేసుకున్న రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్‌కుమార్, ఆదర్శ రైతు సూర్యప్రకాష్‌రెడ్డి, రోటరీపురం ఎంపిటిసి సోమశేఖర్, రైతులు పాల్గొన్నారు.



మృతిచెందిన మల్లిస్వామి

యువకుడు ఆత్మహత్య

బెలుగుప్ప : జీవితంపై విరక్తి చెంది మల్లిస్వామి (21) చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం రాత్రి మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. దుద్దేకుంట గ్రామానికి చెందిన హరిజన మల్లిస్వామి ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. అయితే తరచూ మూర్ఛవ్యాధి వస్తుండటంతో అనేకమంది వైద్యుల వద్ద చికిత్స తీసుకున్నాడు. అయినా నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది తల్లిదండ్రులు నిద్రిస్తున్న సమయంలో ఊరి బయట చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం అందించారు. దీంతో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కళ్యాణదుర్గం ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి హరిజన రామాంజనేయులు ఫిర్యాదు మేరకు ఎఎస్ఐ రామదాసు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్ఎంపిలు అప్రమత్తంగా ఉండాలి

గుమ్మఘట్ట : వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామాల్లోని ఆర్ఎంపి వైద్యులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సేవలు అందించాలని డాక్టర్ రమేష్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. ఆర్ఎంపి వైద్యులు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేసి రోగులను ప్రభుత్వాసుపత్రికి సిఫారసు చేయాలన్నారు. ఎలాంటి మాత్రలు, సూదిమందు, యాంటిబయాటిక్, స్టెరాయిడ్స్ కానీ ఇవ్వకూడదన్నారు. ఒకవేళ ఇచ్చినట్టు తెలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎన్టీఆర్ అభిమానికి ఆర్థికసాయం

గుత్తి : రోడ్డు ప్రమాదంలో గాయపడిన జూనియర్ ఎన్టీఆర్ అభిమానికి బుధవారం అభిమాన సంఘం నాయకులు ఆర్థికసాయం చేశారు. గుత్తి మండలంలోని బేతాపల్లి గ్రామానికి చెందిన జూనియర్ ఎన్టీఆర్ అభిమానిసుదర్శన్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందాడు. విషయం తెలుసుకున్న ఎన్టీఆర్ అభిమాన సంఘం రాష్ట్ర కన్వీనర్ నరేంద్ర చౌదరి, రాయలసీమ నాయకులు తిరుపాలు, గుత్తి పట్టణ అధ్యక్షుడు రాజు కలిసి రూ.75 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు సాదిక్, బాల, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న
ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు

నేటి నుంచి తాగునీటి కార్మికుల నిరవధిక సమ్మె

అమలుపై స్పష్టమైన హామీ ఇవ్వని అధికారులు
అర్ధరాత్రి నుంచి సమ్మె కొనసాగింపు
సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో శ్రీరామ్ రెడ్డి, శ్రీ సత్యసాయి తాగినీటి సరఫరా పథకంలో పనిచేస్తున్న కార్మికులు బకాయి వేతనాలు, పిఎఫ్ ఈఎస్ఐ బకాయలు చెల్లించాలని కోరుతూ గురువారం నుంచి నిరువధిక సమ్మెలోకి వెళ్తున్నట్టు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు తెలిపారు. కార్మిక సంఘాల అధికార యంత్రాంగానికి సమ్మె నోటీసు ఇచ్చిన నేపథ్యంలో కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదేశాల మేరకు డిఆర్ఒ కె.రామకృష్ణారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈతో మంగళవారం తన ఛాంబర్‌లో కార్మిక సంఘాల నాయకులు, కార్మికులతో చర్చలు నిర్వహించారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల రిత్యా బడ్జెట్ రావడానికి కొంత సమయం పడుతుందని, నెల గడువు కావాలంటూ డిఆర్ఒ కార్మిక సంఘాల నేతలను కోరారు. దీనిని కార్మిక సంఘాల నేతలు ఖండించారు. కార్మికుల న్యాయమైన సమస్యలు తీర్చమంటే బడ్జెట్ అంటూ సాకులు చెప్పడం సరికాదన్నారు. చర్చల్లో అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో సమ్మెలోకి వెళ్తున్నట్లు నిర్ణయించి డిఆర్ఒకు తెలియజేశారు. సమ్మె నోటీసు ఇచ్చిన విధంగానే బుధవారం అర్ధరాత్రి జీరో అవర్స్ నుంచి నిరవధిక సమ్మె కొనసాగుతుందని తెలిపారు. ఈ చర్చల్లో సిఐటియు రాష్ట్ర ఉపా అధ్యక్షులు జి.ఓబులు, తాగునీటి పథకం కార్మికుల యూనియన్ నాయకులు తిప్పేస్వామి, ఎర్రిస్వామి, శ్రీనివాసులు, ఆచారి, ప్రసాద్, కొండారెడ్డి, శ్రీరాములు, ఐఎఫ్‌టియు ఉపేంద్ర, రాము అధికారులు డిఈలు రామారావు, శ్రీనివాసులు, ఏఈలు, శ్రీ రామ్ రెడ్డి, శ్రీ సత్యసాయి వాటర్ సప్లయ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు .

పుట్టపర్తి క్రైమ్ : సత్యసాయి తాగునీటి సరఫరా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు గురువారం నుంచి నిరవధిక సమ్మెలోకి వెళుతున్నారు. ఈ మేకు వారు బుధవారం పట్టణ డీఎస్పీని కలసి తమ సమ్మెకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ గౌరవ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సిఐటియు పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్ మాట్లాడుతూ ఆరు నెలలుగా కార్మికులకు ప్రభుత్వం వేతనాలు ఇవ్వలేదన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 600 మంది కార్మికులు సత్య సాయి తాగునీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్నారన్నారు. అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేకపోయిందన్నారు. వేతనాల ఇవ్వకుంటే కార్మికుల కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం సమీపంలోని నూతన తాగునీటి ట్యాంకు వద్ద గురువారం నుంచి నిరవధిక నిరసన దీక్ష చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మధు, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : శ్రీ సత్య సాయి, శ్రీరామిరెడ్డితాగునీటి సరఫరా పథకం కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సిఐటియు నాయకులు జగన్మోహన్ డిమాండ్ చేశారు. శ్రీ సత్య సాయి శ్రీరామ్ రెడ్డి తాగునీటి సరఫరా కార్మికులు చేస్తున్న సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఆయన తెలిపారు. తాగునీటి పథకాల ద్వారా రెండు వేల గ్రామాలకు తాగునీరు అందిస్తూ ఎన్నో సంవత్సరాలుగా 1300 మంది కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

సమ్మెకు సిపిఎం మద్దతు : వి.రాంభూపాల్

బకాయి వేతనలు, పిఎఫ్, ఇఎస్ఐ చెల్లించాలని గురువారం నుంచి చేపట్టిన తాగునీటి సరఫరా కార్మికుల నిరవధిక సమ్మెకు సిపిఎం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. శ్రీరామిరెడ్డి, శ్రీసత్యసాయి వాటర్ సప్లయ్ స్కీముల ద్వారా వేలాది గ్రామాలకు నీటి సరఫరా చేసే పనుల్లో గత 20 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్మికులకు నెలనెలా వేతనాలు ఇవ్వకపోవడం బకాయిలు పేరుకుపోయాయని చెప్పారు. బకాయి వేతనాల కోసం 4 నెలలకు ఒకసారి కార్మికులు సమ్మె చేయాల్సిన పరిస్థితి గత ప్రభుత్వంలో నెలకొందన్నారు. గత ప్రభుత్వంలో క్వాలిటీ కంట్రోల్, క్వాలిటీ అసెస్మెంట్ పేరుతో బడ్జెట్ తగ్గించడం, కార్మికులను కుదించడం, పని గంటలు పెంచడం లాంటి నిర్ణయాలు తీసుకుని పథకం నిర్వీర్యం చేసే నిర్ణయాలు జరిగాయన్నారు. ఇప్పటి వరకు 7 నెలలు బకాయి వేతనాలు చెల్లించాల్సి ఉందన్నారు. తక్షనం ఈ వేతనాలు అన్నింటినీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల కోసం కార్మికుల చేస్తున్న సమ్మెకు పూర్తిగా మద్దతు తెలుపుతున్నామన్నారు. ఇతర పార్టీలతో సంప్రదించి సమ్మెకు గ్రామీణ ప్రజల మద్దతును కూడగడుతామని తెలిపారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

శ్రీ వాణి బ్లో సమ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు. పుట్టపర్తి మండల పరిధిలోని ప్రశాంతిగ్రామ్ ప్రాథమిక పాఠశాలలో అమెరికాకు చెందిన కమలా మమ్మద్, సహకారంతో 70 మంది విద్యార్థులకు, పుస్తకాలు, పెన్నులు, పలకలు, జామెట్రీ బాక్సులు, తదితర విద్యా సామాగ్రితో పాటు, చాక్లెట్లు ,బిస్కెట్లు, అరటిపళ్లుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, లలిత జవహర్లాల్, శ్రీ వాణి శ్రీనివాస్, హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

ఎస్‌పి వి. రత్న



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

ప్రజాశక్తి-హిందూపురం

వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకునే విధంగా అందరూ సహకరించాలని జిల్లా ఎస్‌పి వి.రత్న అన్నారు. బుధవారం పట్టణంలోని కెవిఆర్ ఫంక్షన్ హాల్ లో అన్ని మతాల పెద్దలతో పాటు శాంతి సంఘ కమిటీ సభ్యులు, వినాయక చవితి ఏర్పాట్ల నిర్వాహకులు, పుర ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థ ప్రతి నిధులతో డీఎస్పీ కెవి .మహేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ వి.రత్న పాల్గొనిమాట్లాడారు. గత అనుభవాలను దష్టిలో ఉంచుకొని వినాయక చవితి వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సందర్భంగా ఆచరించాల్సిన నిబంధనలను వివరించారు. అనంతరం శాంతి సంఘ సభ్యులు ఎస్‌పిని సన్మానించారు. ఈ సమావేశంలో ఎస్‌బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, సిఐలు రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులు, కరీం, జనార్దన్, పీస్ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

పేదలకు ఒక సెంటు, వైసీపీ పెద్దలకు ఐదు సెంట్ల ఇంటిస్థలం

ఇదీ జగనన్న కాలనీలో పరిస్థితి
ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

ప్రజాశక్తి కదిరి అర్బన్

జగనన్న కాలనీలో పేదలకు ఒకసెంటు స్థలం, వైసీపీ నాయకులకు ఐదు సెంట్ల స్థలం కేటాయించి వైసిపి వారికి పెద్దపెద్ద భవంతులు నిర్మించి ఇచ్చారని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ విమర్శించారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుంట్ల పల్లి సమీపాన ఉన్న జగనన్న కాలనీని ఎమ్మెల్యే పరిశీలించారు. అర్హులైన పేద ప్రజలకు ఒక సెంటు స్థలం కేటాయించి ఇప్పటికీ పూర్తి నిర్మాణం పనులు చేయించలేక నిర్వీర్యం చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఒక్క సెంటు స్థలంలో ఇచ్చిన ఇల్లు కూడా పూర్తి చేయని పరిస్థితిలో ఉన్న జగనన్న ప్రస్తుతం పేద ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అర్హులైన పేద ప్రజలకు పక్కా గృహాలు నిర్మించి ఇస్తానని చెప్పి, కనీసం మౌలిక సదుపాయాలు కల్పించలేదన్నారు. ఇది జగనన్న కాలనీ కాదని జలగన్న కాలనీ అని ఆయన ఎద్దేవా చేశారు. పేద ప్రజలు అరకొరగా పూర్తి చేసుకున్న నివాసాలలో కాపురాలు ఉంటూ మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అర్హులైన పేద ప్రజలకు పక్కా గృహాలు నిర్మించి త్వరలోనే మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పెద్దపెద్ద భవంతులు ఎవరెవరు నిర్మించుకున్నారో వాటిపైన సంబంధిత అధికారులతో విచారణ చేయించి చర్యలు తీసుకుంటామనిఅన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



ఆవుకు చికిత్స అందిస్తున్న వైద్యులు

పశు వైద్యశిబిరం

ప్రజాశక్తి-హిందూపురం

పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని వెటర్నరీ డిడి సుధాకర్ సూచించారు. బుధవారం రూరల్ మండలం మనేసముద్రం గ్రామంలో పశువర్దక శాఖ ఆద్వర్యంలో పశువుల గర్భకోశ వ్యాధులపై ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 400 పాడి ఆవులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీ పెంచలయ్య, పశు వైద్యాధికారులు నీరజ, దీపిక, అశ్వర్థ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో హెచ్‌ఎం మృతి

ప్రజాశక్తి - పరిగి

ఉపాధ్యాయ దినోత్సవం ముందు రోజు మండలంలోని కోడిగినహళ్లి జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు(60) గుండెపోటుతో మృతిచెందాడు. మూడు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న వెంకటేశ్వరరావు బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. అయితే మంగళవారం రాత్రి హఠాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. పరిగి మండలంతో వెంకటేశ్వరరావుకు మూడు సంవత్సరాలుగా అనుబంధం ఉంది. ఆయన మృతితో మండలంలోని ఉపాధ్యాయులు, ఆయన స్నేహితులు, సన్నిహితులు విచారం వ్యక్తం చేశారు.

పోషకాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి - ఓబుళదేవర చెరువు

పౌష్టికాహార ప్రాధాన్యత పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఉగ్గి రెడ్డి పల్లిగ్రామ అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు షమీం, ప్రమీల, స్వర్ణ, పార్వతి, మంజుల, కె.శ్యామల, వెంకట నరసమ్మ, పి.సుకన్య, సునంద, వై.శ్యామల, సుకన్య తదితరులు పాల్గొన్నారు.


గాండ్లపెంట : మండల పరిధిలోని మల్ల మీద పల్లి పంచాయతీ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం పౌష్టికాహార వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యాధికారి ఫక్రుద్దీన్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీదేవి, వైద్య సిబ్బంది పార్వతమ్మ, సరస్వతి, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తోందని ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు కేశవులు అన్నారు. బుధవారం జిల్లా చిన్న పిల్లల వైద్యుల సమాఖ్య వారి ఆధ్వర్యంలో 16వ సంకల్ప్ సంపూర్ణ స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా బడి పిల్లల ఆరోగ్యంపై అవగాహనా కార్యక్రమాన్ని పట్టణంలోని రహమత్ పూర్ లోని ఆల్ అమీన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో కరెస్పాండెంట్ రియాజ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న పిల్లల వైద్యులు, కార్యక్రమం రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కేశవులు, స్థానిక సీనియర్ చిన్న పిల్లల వైద్యులు ఆదినారాయణ, మండల విద్యాధిశాఖ అధికారి గంగప్ప పలు విషయాలను వెల్లడించారు. పౌష్టిక ఆహారం, అలవాట్లు, తదితర విషయాలపై ప్రొజెక్టర్ ద్వారా సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం న్యాయమతున్నీసా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


సక్రమంగా నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - ఓబుళదేవరచెరువు

నిరుపేదలకు ప్రభుత్వం అందించే నిత్యవసర సరుకులు సక్రమంగా అందించాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి డీలర్లకు సూచించారు. మండలంలోని డబురువారి పల్లిలో బుధవారం డీలర్ ఎద్దుల సునీతా నిర్వహించే ప్రభుత్వ చౌక ధాన్యపు డిపోను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదలకు ఉచితంగా నిత్యావసర సరుకులు అందజేస్తోందని పేర్కొన్నారు. పేదలకు పంపిణీ చేసే నిత్యవసర సరుకులు పక్కదారి పడితే అలాంటి డీలర్ షిప్ రద్దు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ రంగనాయకులు టిడిపి మండల కన్వీనర్ జయ చంద్ర, మాజీ జడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, తుమ్మల మహబూబ్‌భాషా, అంజినప్ప, బోయపల్లి శివారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి , జౌళిబాబా, అబ్లూ, మహేశ్వర్ రెడ్డి, సుధాకర్, శ్రీనివాసులు, డాక్టర్ జాకీర్ , సర్పంచి శంకర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు



సరుకులు అందజేస్తున్న ఎమ్మెల్యే


ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
నేటి బాలలే రేపటి భావి పౌరులుగా భావించి, ఉత్తమ విద్యను అందించడంతో పాటు సమాజంలో ఏ విధంగా నడుచుకోవాలో.. దేశానికి ఏ విధంగా ఉపయోగపడాలో నేర్పించి, యువతను సన్మార్గంలో నడిపిస్తున్న ఉపాధ్యాయ బృందానికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
హెచ్.యశోద H.M. బ్రహ్మసముద్రం
జి.నాగవేణి H.M. కన్నేపల్లి
సుజాత HM MPPS తీటకల్లు
హెచ్.ఓబులపతి ఎమ్.ఇ.ఒ-1 బ్రహ్మసముద్రం
ఎమ్.కృష్ణానాయక్ ఎమ్.ఇ.ఒ-2 బ్రహ్మసముద్రం
సి.చంద్రమౌళి HM ZPH & Govt Jr.Colleges, Principal బ్రహ్మసముద్రం
సి.మల్లికార్జున HM ZPH ఎస్.కోనాపురం
సుభాషిని HM ZPH గుండిగానిపల్లి
పి.హేమశేఖర్ HM ZPH ఎరడికెర
డి.రోషన్ బాషా HM ZPH వేపులపర్తి
జి.అశోక్ కుమార్ HM ZPH పిల్లలపల్లి
పి.ఈశ్వరయ్య UTF రాష్ట్ర కౌన్సిలర్ ఎస్.కోనాపురం
కె.నరేష్ కుమార్ HM MPUP పొబ్బర్లపల్లి
ఎమ్.సంఘమేష్ HM MPUP బుడిమేపల్లి
ఆర్.భాస్కర్ HM MPUP నాగిరెడ్డిపల్లి
ఒ.వి.ప్రసాద్ రెడ్డి HM MPPS భైరసముద్రం
వన్నూరు స్వామి HM MPPS గొంచిరెడ్డిపల్లి
సి.చెలిమేగౌడ్ HM MPPS గుండిగానిపల్లి
కె.మల్లిస్వామి HM LFL MPPS మామడూరు
వెంకట ప్రసాద్ HM LFL MPPS వేపులపర్తి
జి.కృష్ణప్రభ HM MPPS సూగేపల్లి
టి.రామకృష్ణ HM MPPS వై.కొండాపురం
పి.సాయిరాం HM MPPS గొల్లలదొడ్డి
పవన్ కుమార్ HM MPPS ఎరడికెర
జి.అనూష HM MPPS అజ్జయ్యదొడ్డి
జి.అనసూయ HM MPPS ఎరడికెర, గొల్లలదొడ్డి
జి.తమ్మన్న Teacher MPPS వేపులపర్తి
పి.జగదీష్ Teacher MPUPS వెస్ట్ కోడిపల్లి
రామాంజినేయులు HM MPUPS పొబ్బర్లపల్లి
యస్.సురేష్ HM MPUPS వెస్ట్ కోడిపల్లి
దామోదర్ HM MPUPS యానకల్లు
బ్రహ్మసముద్రం మండలం


ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
సామాన్యమైన ఉపాధ్యాయుడు చెబుతాడు,
మంచి ఉపాధ్యాయుడు విశదీకరిస్తాడు,
అంతకంటే మెరుగైన ఉపాధ్యాయుడు నిరూపిస్తాడు,
గొప్ప ఉపాధ్యాయుడు ప్రేరేపిస్తాడు.
ప్రధానోపాధ్యాయులు & ఉపాధ్యాయులు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, ఎల్లోటి గ్రా॥ మడకశిర మం॥
ప్రధానోపాధ్యాయులు & ఉపాధ్యాయులు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మల్కినాయకనపల్లి గ్రా॥ మడకశిర మం॥
ప్రధానోపాధ్యాయులు & ఉపాధ్యాయులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ముద్దారెడ్డిపాల్యం గ్రా॥ మడకశిర మం॥
ప్రధానోపాధ్యాయులు & ఉపాధ్యాయులు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, బేగార్లపల్లి గ్రా॥ మడకశిర మం॥
ప్రధానోపాధ్యాయులు & ఉపాధ్యాయులు ప్రాథమికోన్నత పాఠశాల, కదిరేపల్లి గ్రా॥ మడకశిర మం॥
ప్రధానోపాధ్యాయులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఉగ్రేపల్లి గ్రా॥ మడకశిర మం॥
ప్రధానోపాధ్యాయులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కంబాలపల్లి గ్రా॥ మడకశిర మం॥
ప్రధానోపాధ్యాయులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కోతులగుట్ట గ్రా॥ మడకశిర మం॥
ప్రధానోపాధ్యాయులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పి.జి.యస్.తాండ గ్రా॥ మడకశిర మం॥
ప్రధానోపాధ్యాయులు & ఉపాధ్యాయులు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మెలవాయి గా॥ మడకశిర మం॥
ప్రధానోపాధ్యాయులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జి.గొళ్ళహట్టి గ్రా॥ మడకశిర మం॥
ప్రధానోపాధ్యాయులు & ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కె.గుండుమల గ్రా॥ మడకశిర మం॥
ప్రధానోపాధ్యాయులు & ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బుళ్ళసముద్రం గ్రా॥ మడకశిర మం॥
ప్రధానోపాధ్యాయులు & ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రేకులకుంట గ్రా॥ మడకశిర మం॥
ప్రధానోపాధ్యాయులు & ఉపాధ్యాయులు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, గంగులవాయి పాళ్యం గ్రా॥ మడకశిర మం॥
ప్రధానోపాధ్యాయులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఆదిరెడ్డిపాళ్యం గ్రా॥ మడకశిర మం॥
ప్రధానోపాధ్యాయులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గోవిందాపురం గ్రా॥ మడకశిర మం॥
ప్రధానోపాధ్యాయులు & ఉపాధ్యాయులు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, పెనుకొండ రోడ్డు, మడకశిర మం॥
ప్రధానోపాధ్యాయులు & ఉపాధ్యాయులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, చౌటిపల్లి గ్రా॥ మడకశిర మం॥
ప్రధానోపాధ్యాయులు & ఉపాధ్యాయులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, బుళ్ళసముద్రం గ్రా॥ మడకశిర మం॥
ప్రధానోపాధ్యాయులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, తడకలపల్లి గ్రా॥ మడకశిర మం॥
ప్రధానోపాధ్యాయులు & ఉపాధ్యాయులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, సి.కొడిగేపల్లి గ్రా॥ మడకశిర మం॥
ప్రధానోపాధ్యాయులు & ఉపాధ్యాయులు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, సి.కొడిగేపల్లి గ్రా॥ మడకశిర మం॥

జంక్ ఫుడ్ వద్దు.. పౌష్టికాహారం ముద్దు

ప్రజాశక్తి-పెనుకొండ టౌన్

జంక్ ఫుడ్ వద్దు.. పౌష్టికాహారం ముద్దు అని ఐసిడిఎస్ సిడిపిఒ శాంతలక్ష్మి సూచించారు. పట్టణంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపిఒ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా లభించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా భుజిస్తే రోగాలు దరి చేరవన్నారు. ఐదేళ్ల లోపు చిన్నారులకు జంక్ ఫుడ్స్ పెట్టవద్దన్నారు. కేవలం కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు విరివిగా వాడాలని తెలిపారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి అది ఎంతో తోడ్పడుతుందని హితవు పలికారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ పుష్ప, ఎర్రమ్మ, మహిళా పోలీసులు శ్యామల, నిహారిక, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



లేపాక్షిలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీ సిబ్బంది

లేపాక్షి : పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా స్థానిక కెజిబివిలో విద్యార్థినులకు పోషకా హారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిడిపిఒ రెడ్డి రమణమ్మ హాజరై బాలికల్లో యుక్త వయసు, బాల్య వివాహాల గురించి అవగాహన కల్పించారు. బాలికలు తీసుకోవాల్సిన ఆహారం, వాటి లాభాలు, ఎదుగుదల గురించి తెలిపారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు అంగన్వాడీలో అందించే పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతులైన పిల్లలు జన్మిస్తారని, కావున మంచి పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపల్ నీలిమ, అంగన్వాడీ కార్యకర్తలు ధనమ్మ, పార్వతి, రత్నమ్మ, భాగ్యమ్మ, ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

రొద్దం : బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్లు అనురాధ, సుజాత సూచించారు. మండలంలోని గోనిమేకలపల్లి-1, 2 అంగన్వాడీ కేంద్రాల్లో సూపర్వైజర్ అనురాధ ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు ప్రతి రోజూ గుడ్డు, పాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లతో కూడిన మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. పుట్టిన బిడ్డలకు వెంటనే



పెనుకొండలో పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న సిడిపిఒ శాంతలక్ష్మి

ముర్రుపాలు తాగించాలని, 6 నెలల వరకు కేవలం తల్లి పాలు ఇవ్వాలని, ఆ తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వాలన్నారు. ఉప్పు, కారం, మసాలాలు తగ్గించి అన్ని రకాల ఆహార పదార్థాలను పిల్లలకు తినిపించాలని, అలాగే పండ్లు, గుడ్డు, పాలు తినిపించాలన్నారు. తురకలాపట్నం సెక్టార్లోనూ పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో గర్భిణుల ఆహారం, పరిశుభ్రత, పిల్లల పెరుగుదల, బాలామృతం గురించి అవగాహన కల్పించారు. బాలింతల గృహాలను సందర్శించారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అనితమ్మ, పార్వతి, ఆశా వర్కర్ ఆదిలక్ష్మి, జయమ్మ, శ్రీదేవి, అలివేలమ్మ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఇళ్ల మధ్యలో మురుగు

రొద్దం : మండలంలోని ఆర్.మరవపల్లి ఎస్సీ కాలనీలో తహశీల్దార్ కార్యాలయ సమీపంలో పెద్దఎత్తున మురుగు నీరు నిల్వ ఉంది. ఈ మురుగునీటి నుంచి దుర్గంధం వెదజల్లడంతో పాటు దోమలు వృద్ధి చెందుతున్నాయి. దీంతో సమీప నివాసాల ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి పారిశుధ్యం చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



ఆర్.మరవపల్లి ఎస్సీ కాలనీలో ఇంటి ముందు నిలిచిన మురుగునీరు

శ్మశానవాటిక కబ్జాపై తహశీల్దార్కు ఫిర్యాదు

ప్రజాశక్తి-చెన్నేకొత్తపల్లి

మండలంలోని బసంపల్లి గ్రామంలో కొందరు వ్యక్తులు శ్మశానవాటిక స్థలాన్ని కబ్జా చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం ఎస్సీ, ఎస్టీ సంఘాల జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి ఆధ్వర్యంలో తహశీల్దార్ అనురాధకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. అనంతరం సాకే హరి విలేకరులతో మాట్లాడుతూ బసంపల్లి గ్రామంలో 80 ఏళ్లుగా మాలలకు శ్మశానవాటిక ఉందని, అయితే అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు శ్మశానవాటిక స్థలాన్ని ఆక్రమించుకొని సమాధులను ధ్వంసం చేస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని పోలీసు, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదన్నారు. శ్మశానవాటిక విషయంలో మాలలపై కొందరు వ్యక్తులు అధికారుల సమక్షంలోనే దాడి చేశారని, దీనిపై డీఎస్పీకి ఫిర్యాదు చేసిన కేసు నమోదు చేయలేదని వాపోయారు. చెరువు, పోరంబోకు భూములను సైతం దర్జాగా కబ్జా చేస్తున్నా పట్టించుకునే వారే లేరన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి శ్మశానవాటికకు



తహశీల్దార్ అనురాధకు ఫిర్యాదు చేస్తున్న బసంపల్లి గ్రామస్తులు

హద్దులు చూపి ఆన్లైన్లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ చెరుకూరి గంగులయ్య, మానవ హక్కుల వేదిక మల్లికార్జున, మాల మహానాడు రామాంజనేయులు, జెఎసి నాయకులు రామకృష్ణ, గోపాల్, గ్రామస్తులు ఉన్నారు.

నేత్రదానంపై అవగాహన

ప్రజాశక్తి-లేపాక్షి

స్థానిక ఆశ్రయ సేవా ట్రస్ట్లో బుధవారం నేత్రదానం, పౌష్టికాహార వారోత్సవాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా తహశీల్దార్ సౌజన్య లక్ష్మి హాజరై మాట్లాడారు. జన శిక్షణ సేవా సంస్థ ఆధ్వర్యంలో బ్యూటీషియన్, టైలరింగ్ కోర్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ చనిపోయిన తర్వాత నేత్రాలను దానం చేయాలన్నారు. తద్వారా మరో ఇద్దరికి ప్రపంచాన్ని చూసే అవకాశం ఇవ్వవచ్చు అన్నారు. నేత్రదానంపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం విషయంలో మహిళల పాత్ర కీలకమన్నారు. యోగా, మెడిటేషన్ లాంటివి చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. మంచి పౌష్టికాహారం వండి వడ్డించడం వల్ల కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. కేవలం ఇంటికే పరిమితం కాకుండా ఆర్థికంగా నిలబడడానికి ఉద్యోగం చేయడం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో నళిని, మహిళలు పాల్గొన్నారు.



నేత్రదానంపై అవగాహన కల్పిస్తున్న తహశీల్దార్ సౌజన్యలక్ష్మి

జిఆర్ శ్రీనివాసులుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

ప్రజాశక్తి-హిందూపురం



పరిగి మండలంలోని పైడేటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం స్కూల్ అసిస్టెంట్గా పని చేస్తున్న జిఆర్.శ్రీనివాసులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు బుధవారం జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల నుంచి సమాచారం అందింది. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఏటా ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి సన్మానించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా పరిగి మండలానికి చెందిన జిఆర్.శ్రీనివాసులును ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేశారు. శ్రీనివాసులు గతంలో ఎం.చెర్లోపల్లి, పెద్దిరెడ్డిపల్లి, కొట్నూరు, శివరం గ్రామాల పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. అలాగే పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ ఉపాధ్యాయుడిగా తనదైన శైలిలో విద్యాబోధన సాగిస్తుండటంతో ఉన్నతాధికా రులు ఆయన్ను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. శ్రీనివాసులు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం పట్ల ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో పాటు, ఉపాధ్యాయులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. గురువారం పుట్టపర్తి సమీపంలో నిర్వహించే సన్మాన కార్యక్రమంలో శ్రీనివాసులును ఉన్నతాధికారులు సన్మానించనున్నారు.

పైపులైన్ పగిలి కలుషిత నీరు సరఫరా

అగళి : మండలంలోని ఇనగలూరు గ్రామ ఎస్సీ కాలనీలో తాగునీటి పైపులైన్ పగిలి కుళాయిల్లో కలుషిత నీరు సరఫరా అవుతోంది. దీంతో ప్రజలు ఆ నీరు తాగి రోగాల బారిన పడుతున్నారు. పైపులైన్ పగిలి 6 నెలలవుతున్నా సర్పంచి కానీ ఆర్డబ్ల్యుఎస్ అధికారులు కానీ పట్టించుకోలేదని స్థానికులు మండిపడుతున్నారు. కలుషిత నీరు తాగి రోగాల బారిన పడిన ప్రజలు తుమకూరు, శిర ఆసుపత్రుల్లో చికిత్స తీసుకుంటున్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి పైపులైన్ మరమ్మతులు చేపట్టడంతో పాటు గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఎస్సీ కాలనీ ప్ర.జలు కోరుతున్నారు.

పి.కృష్ణానాయక్కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

ప్రజాశక్తి -పెనుకొండ టౌన్



పి.కృష్ణానాయక్

నగర పంచాయతీ పరిధిలోని ఇస్లాపురం మండల ప్రాథమిక పాఠశాలలో పిఎస్ హెచ్ఎంగా పని చేస్తున్న పి.కృష్ణానాయక్ 2023-24 విద్యా సంవత్సరంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. దీంతో ఆయనను బుధవారం యుటిఎఫ్ జిల్లా, పెనుకొండ జోన్ శాఖ తరఫున ఉపాధ్యాయ సంఘం నాయకులు అభినందనలు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, సీనియర్ నాయకులు నారాయణస్వామి మాట్లాడుతూ 41 ఏళ్లుగా అలుపెరుగకుండా ఉపాధ్యాయ వృత్తినే దైవంగా భావించి, సుదీర్ఘ కాలం ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన పి. కృష్ణానాయక్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడం అభినందించదగ్గ విషయం అన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు యుటిఎఫ్ అభినందనలు

ప్రజాశక్తి-మడకశిర

మండలం నుంచి ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక య్యారు. అందులో మండలంలోని వడ్రపాళ్యం ఎంపిపి పాఠశాల ఉపాధ్యాయురాలు ఎస్.సుజాత, బుల్లసముద్రం ఎంపిపి పాఠశాల ఉపాధ్యాయుడు కె.శివప్రసాద్, మడకశిర జడ్పీ హైస్కూల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ సహాయకులు టి.ప్రకాష్రెడ్డి ఉన్నారు. వారిని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) జిల్లా గౌరవాధ్యక్షులు కె.భూతన్న, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వివిఎన్.మాలింగప్ప, వై.జోగప్ప, ఈశ్వర్, తదితరులు అభినందించారు. వీరు ముగ్గురు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికవడం ఎంతో గర్వకారణమని తెలిపారు. కార్యక్రమంలో నంజప్ప, నరసింహమూర్తి, సూర్యప్రకాష్, కెటి.హనుమంత రాయ, కిషోర్, యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-మడకశిర

మండలంలోని వైబి.హళ్లి పంచాయతీలో ఉన్న జడ్పీ హైస్కూల్లో బుధవారం జనసేన పార్టీ నాయకులు ఎంఇఒ, ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షుడు కళ్యాణ్, పట్టణ ఉపాధ్యక్షుడు పవన్ కళ్యాణ్, వైబి.హళ్లి జనసైనికులు దొడ్డయ్య, కొండరాజు, గణేష్, రాజ్కుమార్, పవన్కళ్యాణ్, హనుమంతగౌడ్, తరుణ్, పట్టణ కమిటీ సభ్యులు రాధాకృష్ణ, పవన్, సురేంద్ర, మహేష్, అర్షద్, కిరణ్ పాల్గొన్నారు.

రత్నాకర్ను కలిసిన బహుజన చైతన్య వేదిక బృందం

ప్రజాశక్తి-పెనుకొండ టౌన్

పుట్టపర్తిలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జె.రత్నాకర్ను బుధవారం బహుజన చైతన్య వేదిక బృందం సభ్యులు కలిశారు. రత్నాకర్ జన్మదినం సందర్భంగా శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ, గౌరవాధ్యక్షులు వెంకటేశులు, గౌరవ సలహాదారులు రొద్దం బాబుప్రసాద్, ప్రధాన కార్యదర్శి పెనుకొండ రవికుమార్, క్రిష్టఫర్, పోతలయ్య, సభ్యులు ధనుంజయ, ఆంధ్రూస్, తదితరులు పాల్గొన్నారు.



రత్నాకర్కు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బహుజన చైతన్య వేదిక బృందం సభ్యులు



ఆహారం ప్యాకెట్లను అందజేస్తున్న శివకృష్ణ ట్రస్టు సభ్యులు

వరద బాధితులకు 'శివకృష్ణ' సాయం

నార్పల : వరదలతో అతలాకుతలమైన ప్రాంతాల్లోని ప్రజలకు సేవలు అందించేందుకు మండలానికి చెందిన శివకృష్ణ ఛారిటబుల్ ట్రస్టు బృందం రంగంలోకి దిగింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు చంద్రదండు ప్రకాష్‌నాయుడు పర్యవేక్షణలో శివకృష్ణ ఛారిటబుల్ ట్రస్టు సభ్యులు, చంద్రదండు బృందంతో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని సింగ్‌నగర్, పాయకాపురం, కండ్రిగ, తదితర ప్రాంతాల్లోని దాదాపు 3వేల మందికి ఆహారం పొట్లాలు, వాటర్ బాటిళ్లు, పాలు, బ్రెడ్లు అందించారు. అలాగే బాధిత కుటుంబాలకు మెడిసిన్, వైద్యసేవలు అందిస్తున్నారు. ఇకపోతే ట్రస్టు ఛైర్మన్ బొందలవాడ శివకృష్ణచౌదరి వరద బాధితుల సహాయార్థం రూ.6 లక్షలను విరాళం అందించారు.

ఆసుపత్రి ఆవరణలో గుంతలు పూడ్చివేత

గుమ్మఘట్ట : వారంరోజులుగా కురిసిన వర్షాలకు స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో నిల్వ ఉన్న నీటిని బుధవారం తొలగించి గుంతలను పూడ్చివేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ రోగులకు ఇబ్బందికరంగా ఉంటే విషయాన్ని సర్పంచి విజయలక్ష్మి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి గుంతలను పూడ్చి నీరు నిల్వ లేకుండా చేసినట్లు తెలిపారు.

ఫ్యాన్ల వితరణ

శింగనమల : మండల కేంద్రంలోని కెజిబి పాఠశాలకు కమిటీ ఛైర్మన్ పెద్దక్క, నాగరాజు దంపతులు బుధవారం 10 సీలింగ్ ఫ్యాన్లను వితరణ చేశారు. ఈమేరకు ఆయా ఫ్యాన్లను ఎంఇఒలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు నరసింహరాజు, శివప్రసాద్, కెజిబివి ప్రిన్సిపాల్ గీతారాణి, మధుయాదవ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రధాన రోడ్డుపై వైన్‌షాపు తొలగించాలి

తాడిపత్రి రూరల్ : నిత్యం జనసంచారంతో కిటకిటలాడే ప్రధాన రహదారిపై ఉన్న వైన్‌షాప్‌ను తొలగించాలని ఏపి రైతుసంఘం నాయకులు రాజారామిరెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయాంలో వినతిప్రతం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలోని సుంకులమ్మ పాలెం , నంద్యాల రోడ్డు ప్రధాన రహదారిపై ఉన్న వైన్‌షాప్ వల్ల స్థానికులు, వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. నేషనల్ హైవే యాక్ట్ ప్రకారం రోడ్డు ఇరువైపులా దాదాపు 100 మీటర్ల వరకు వైన్ షాపులు ఉండకూడదన్నారు. కావున వెంటనే వైన్‌షాప్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు.

వైసిపి జిల్లా అధ్యక్షుడిని కలిసిన నార్పల సత్యనారాయణరెడ్డి



అనంత వెంకటరామిరెడ్డితో మాట్లాడుతున్న సత్యనారాయణరెడ్డి

నార్పల : నూతనంగా ఎంపికైన వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డిని సీనియర్ నాయకులు నార్పల సత్య నారాయణరెడ్డిని బుధ వారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో వైసిపి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి వెంకట రామిరెడ్డి నాయకత్వంలో కష్టపడి పని చేస్తామని సత్యనారాయణరెడ్డి తెలిపారు. అనంతను కలిసిన వారిలో వైసిపి నాయకులు ఖాదర్ వలిఖాన్, ఉపసర్పంచి శ్రీరాములు, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ అమీర్‌బాషా, జిలాన్‌బాషా, మాజీ కోఆప్షన్ సభ్యులు బాషా, గుత్తి గోపాల్‌రెడ్డి, రఘువీరారెడ్డి, భాస్కర్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, చికెన్‌గోపాల్, తదితరులు ఉన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

ప్రజాశక్తి-వజ్రకరూరు

ప్రతి ఒక్కరూ పౌష్టికాహారాన్ని తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారిణి తేజస్వి సూచించారు. బుధవారం వజ్రకరూరు మండల పరిధిలోని కొనకొండ్ల సిహెచ్‌సి, మహాత్మ జ్యోతిరావు పూలే, ప్రభుత్వ బిసి బాలుర గురుకుల విద్యాలయాల్లో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆహారంలో అన్ని పోషక పదార్థాలు సరైన మోతాదుల్లో ఉండే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జోనాథన్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, హెల్త్ సూపర్‌వైజర్ సుశీలమ్మ, ఏఎన్ఎంలు పద్మావతి, భవ్య, ఉష, మౌనిక, ఎంఎల్‌హెచ్ పి లక్ష్మీకాంతమ్మ, మణి, శ్రావణి, హెల్త్ అసిస్టెంట్ బాబావలి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశా ఆరోగ్య, బాలింతలు పాల్గొన్నారు.

గుత్తి : పౌష్టికాహారం తీసుకుంటేనే బాలికలు,బాలింతలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగేశ్వరి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని చెట్నేపల్లిలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో కిశోర్ బాలికలు, తల్లులకు బుధవారం రక్తహీనతపై అవగాహన

మాసోత్సవాల్లో వక్తలు

కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి ఆహారం తీసుకుంటే రక్తహీనతను అధిగమించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

నార్పల : ఐసిడిఎస్ సిడిపిఒ భారతి ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సునాలి గర్భిణులు, బాలింతలకు రక్తహీనతపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ప్రతినెలా తప్పనిసరిగా రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునాలిని, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ లావణ్య, అంగన్వాడీ కార్యకర్త ఆదినారాయణమ్మ, అంజనమ్మ, తల్లులు, కిషోరబాలికలు పాల్గొన్నారు.

పామిడి : మండల పరిధిలోని కొండాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలు-1, 2 సెంటర్లకు సంబంధించి సచివాలయాల్లో నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవాలను ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీనారాయణమ్మ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె



పామిడిలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు

మాట్లాడుతూ సెంటర్లలో ఇచ్చే ఖర్జూరం, బర్ఫీ, అటుకులు, రాగి పిండి, బెల్లం, పాలు, గుడ్లు, వీటితోపాటు ఆకుకూరలు, కాయగూరలు తినాలన్నారు. వీటితోపాటు బలమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రతినెలా ఆరోగ్య, రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు, ఏఎన్ఎం రేణుక, సచివాలయ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఆంజనేయులు, మహిళా పోలీస్ పద్మావతి, అంగన్వాడీ కార్యకర్తలు సుంకమ్మ, షర్మాన్‌బీ, ఆశావర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న సత్యసాయి తాగునీటి పథకం కార్మికులు

'సత్యసాయి' కార్మికుల సమ్మె

నార్పల : పెండింగ్‌లో ఉన్న వేతనాలు మంజూరు చేయాలని 14 రోజులుగా సత్యసాయి కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారానికి 14వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా మండల పరిధిలోని బి.పప్పూరు పంప్‌హౌస్ వద్ద కార్మికులు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఆకలితో విధులు నిర్వహించేది ఎలా.. అని నిలదీశారు. వేతనాలు ఇవ్వాలని తాము రోడ్డు ఎక్కితే ఇంతవరకూ ప్రజా ప్రతినిధులు మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. ఆరునెలలుగా వేతనాలు లేక కుటుంబాలు గడవక, పిల్లలకు ఫీజులు చెల్లించలేక నానా ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజాసంఘాలతో కలిసి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నాగభూషణ, అంకన్న, పుల్లానాయుడు, శరత్‌బాబు, శ్రీరాములు, చంద్రమోహన్, ఈశ్వరయ్య, వెంకటరమణ పాల్గొన్నారు.

గణేష్ ప్రతిమల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

పామిడి : వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో వినాయక ప్రతిమలను ఏర్పాటు చేయాలనుకునే నిర్వాహకులు పోలీస్ శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సిఐ రాజశేఖర్‌రెడ్డి, తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి, ఎంపిడిఒ ప్రభాకర్‌నాయక్ సూచించారు. బుధవారం పట్టణంలోని తిరుమల ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉత్సవాల వల్ల ఎదుటి వారికి ఇబ్బందులు కలిగించకూడదన్నారు. పందిళ్ల ఏర్పాటు కోసం వినాయక ఉత్సవ కమిటీలు అనుమతుల కోసం https://ganeshutsav.net కుగానీ ఫోన్ నెంబర్ 79950 95800 నంబర్‌ను సంప్రదిస్తే మీ నెంబర్‌కు వచ్చే లింక్‌పై క్లిక్ చేసిన తర్వాత ఓటిపి వస్తుందని వివరించారు. ఆ తరువాత అనుమతి కోరుతూ దరఖాస్తు కోసం గూగుల్ ఫారం ఓపెన్ చేసి అందులో ఉన్న కాలమ్స్‌ను పూర్తి చేసిన తర్వాత దరఖాస్తు ఆధారంగా పోలీసుల విచారణ చేసి సింగిల్‌విండో పద్ధతి ప్రకారం అనుమతి మంజూరు చేయనున్నట్లు తెలిపారు. సిఐ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

బెలుగుప్ప తహశీల్దార్‌గా షర్మిల

ప్రజాశక్తి-బెలుగుప్ప



బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ షర్మిల

మండల కేంద్రంలోని కార్యాలయంలో నూతన తహశీల్దార్‌గా సి.షర్మిల బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా తుగ్గలి మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చి బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు, రైతులకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముందుగా డిప్యూటీ తహశీల్దార్ హుస్సేన్‌పీరా, ఆర్ఐ నగేష్‌బాబు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శర్మ, వీఆర్వోలు ఎర్రిస్వామి, గోవిందప్ప, రాజశేఖర్, బొమ్మన్న, ఎర్రిస్వామి, చంద్రశేఖర్, హనుమంతురావు, వెన్నెల సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను కలిసిన టిడిపి నాయకులు

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ షర్మిను మండల టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పండ్లు సమర్పించి శుభాకాంక్షలు తెలిపారు. తహశీల్దార్‌ను కలిసిన వారిలో టిడిపి మండల కన్వీనర్ ప్రసాద్, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, తిప్పయ్య, ఆవులెన్న సర్పంచి రామ్మోహన్‌చౌదరి, జీడిపల్లి సర్పంచి వెంకటనాయుడు, తదితరులు పాల్గొన్నారు.



విజయవాడకు బస్సుల్లో బయలుదేరుతున్న కార్మికులు

విజయవాడకు తరలిన పారిశుధ్య కార్మికులు

అనంతపురం కార్పొరేషన్ : విజయవాడ వరద ప్రాంతాల్లో పారిశుధ్యం పనులు చేపట్టేందుకు అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన కార్మికులు బుధవారం ఆర్టీసీ బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. విజయవాడ వరద బాధితులకు బాసటగా నిలిచి వరద బాధిత ప్రాంతాల్లో సేవలందించేందుకు పారిశుధ్య కార్మికులతోపాటు 20 మంది శానిటరీ సెక్రటరీలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ మీరందించే సేవలతో అనంతపురం నగరపాలక సంస్థకు మన్నఇ గుర్తింపు రావాలని సూచించారు. రెండేళ్ల క్రితం అనంతపురంలో వరద వచ్చినప్పుడు కార్మికులంతా అమోఘమైన సేవలు అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు విజయ భాస్కర్‌రెడ్డి, వాసంతి, కార్పొరేటర్లు, అదనపు కమిషనర్ హరిబాబు, డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎంహెచ్ఒ విష్ణుమూర్తి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ ఆంజనేయులు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ మురళీ, తదితరులు పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్ పల్స్ సర్వేను పూర్తి చేయండి

వజ్రకరూరు : జలజీవన్ మిషన్ పల్స్ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని ఉరవకొండ మేజర్ పంచాయతీ కార్యదర్శి గౌస్‌సాహెబ్ సూచించారు. బుధవారం ఉరవకొండ 1, 2, 3, 4, 5వ సచివాలయాల పరిధిలో ఉన్న జలజీవన్ మిషన్ సర్వేను పర్యవేక్షించారు. ఇందులో భాగంగా సర్వే చేయాల్సిన విధివిధానాలపై సిబ్బందికి సూచనలు, సలహాలు అందజేశారు.

పిసిపిఎన్ డిటి చట్టంపై అవగాహన

వజ్రకరూరు : ఉరవకొండ మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఒ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి.షఫీ ఆధ్వర్యంలో పిసిపిఎన్ డిటి చట్టంపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా సమాజంలో ఆడపిల్లల ఆవశ్యకతపై వివరించారు. ముఖ్యంగా మగ, ఆడ పిల్లలు అనే తేడా చూపరాదన్నారు. తేడా చూపినట్లయితే ఆడపిల్లల సంఖ్య తగ్గి భవిష్యత్తులో అనేక అనర్థాలకు దారి తీస్తుందన్నారు. కొంతమంది తల్లిదండ్రులు మగపిల్లలపై మోజుతో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ఆడపిల్ల అని తెలుసుకుని భ్రూణహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఇది నేరమన్నారు. లింగ వివక్షకు పాల్పడితే జరిమానాతోపాటు జైలుశిక్ష పడుతుందని హెచ్చరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శేఖర్, సిహెచ్ఒ భారతి, ఏఎన్ఎం కోమల, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విలువిద్య పోటీలకు 'దుర్గం' విద్యార్థి



విలువిద్యలో ప్రతిభ కనబరిచిన సంతోష్

నార్పల : మండల పరిధిలోని దుర్గం గ్రామానికి చెందిన సాకే సంతోష్ జాతీయ స్థాయి ఆర్చరీ (విలువిద్య) పోటీలకు ఎంపికయ్యాడు. గ్రామ నౌకరుగా పని చేస్తున్న సాకే మారెన్న (పెద్ద బొజ్జి), తల్లి సాకే సరస్వతి కుమారుడు సంతోష్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో 9వ తరగతి చదువుతున్నాడు. ఇదివరకే జిల్లాస్థాయిలో నాలుగు సార్లు, అంతరాష్ట్ర పోటీల్లో సంతోష్ మూడుసార్లు పాల్గొన్నాడు. ఈనెల 26న ఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయిపోటీల్లో పాల్గొననున్నాడు. సంతోష్ జాతీయ పోటీలకు ఎంపిక కావడం పట్ల సర్పంచి రామాంజనేయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేటి నుంచి దులీప్ ట్రోఫీ

ఆర్డీటీలో ఏర్పాట్లు పూర్తి - మ్యాచ్ వీక్షణకు అభిమానుల ఆతృత

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంత ఆర్డీటీ క్రీడాగ్రామం వేదికగా ఈనెల ఐదవ తేది నుంచి 19వ తేదీ వరకు జరిగే దులీప్ క్రికెట్ ట్రోఫి టోర్నమెంటు గురువారం నుంచి ప్రారంభం కానుంది. జాతీయ స్థాయి క్రీడాకారులందరూ ఇప్పటికే అనంతనకు విచ్చేశారు. ఎ,బి,సి, డి నాలుగు టీమ్‌లుగా ఈ టోర్నమెంట్‌లో పోటీ పడుతున్నాయి. రెండు టీమ్‌లు సోమవారం సాయంత్రానికే అనంతపురం నగరానికి చేరుకున్నారు. రెండు రోజులుగా అనంతపురం ఆర్డీటీలో ప్రాక్టీస్ చేస్తున్నారు. నాలుగు రోజుల పాటు ఒక్కో మ్యాచ్ జరుగనుంది. గురువారం రోజు రెండు మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. అనంతపురం నగరంలోని ఆర్డీటీ స్పోర్ట్సు కాంప్లెక్సులోని అనంతపురం క్రికెట్ గ్రౌండ్‌లో సి,డి జట్ల మధ్య మొదటి మ్యాచ్ గురువారం ఉదయం ప్రారంభం కానుంది. మరో మ్యాచ్ ఎ, బి జట్ల మధ్య బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరుగనుంది. ఆ తరువాత మ్యాచ్‌లన్నీ ఆర్డీటీ స్పోర్ట్సు కాంప్లెక్సులోనే రెండు మైదానాల్లో జరుగనున్నాయి.



ఆర్డీటీ స్టేడియంలో క్రికెట్ ఆటగాళ్లు, కోచ్‌లు, ఇతర సిబ్బంది

ఏర్పాట్లు పూర్తి

తొలిసారిగా జాతీయ స్థాయి అతిపెద్ద టోర్నమెంటు 15 రోజులపాటు అనంతపురం ఆర్డీటీ మైదానంలో జరుగనుండటంతోపాటు ప్రముఖ ఆటగాళ్లందరూ విచ్చేయనుండటంతో ఏర్పాట్లను అదే స్థాయిలో చేపట్టారు. రెండు మైదానాల్లో సైడ్ స్క్రీన్లతోపాటు, బ్యారెకెడ్ల నిర్మాణాలు చేపట్టారు. రెండు మైదానాల్లో మ్యాచ్ జరుగనుండగా ఒక్క మ్యాచ్‌లోకే ప్రేక్షకులను అనుమతించనున్నారు. రెండో మైదానంలో స్టాండ్స్ లేకపోవడంతో ప్రేక్షకులకు అనుమతి లేదు. రెండు చోట్ల నుంచి ప్రత్యక్ష ప్రసారాలను చేపడుతున్నారు. దులీప్ ట్రోఫి అనంతపురంలో నిర్వహించాలని నిర్ణయించినప్పటి నుంచి ఏర్పాట్లు జరిగాయి. బిసిసిఐ ప్రతినిధులు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ సంయుక్తంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నగరంలో క్రికెట్ సందడి

అనంతపురం నగరంలో తొలిసారిగా జాతీయ స్థాయి పెద్ద టోర్నమెంట్ జరుగుతుండటంతో సర్వత్రా కోలాహలం నెలకొంది. అభిమాన క్రికెటర్లను చూసేందుకు యువత పెద్దఎత్తున ఉత్సాహం చూపుతోంది. భారీ ఎత్తున జనం వస్తే మైదానం సామర్థ్యం తక్కువగా ఉండటంతో అభిమానులను నిలువరించేందుకు ప్రత్యేకంగా పాసులను నిర్వాహకులు పంపిణీ చేశారు. ఈ పాసుల కోసం క్రికెట్ అభిమానులు పెద్దఎత్తున పోటీపడుతున్నారు. అధికంగా ఉత్సాహం చూపుతుండటంతో నాలుగు రోజులు మ్యాచ్ అయినప్పటికీ ఒక్క రోజుకు ఒక్కరికి మాత్రమే పాసులు పంపిణీ చేశారు. నేడు ప్రారంభం అయ్యే టోర్నమెంట్‌కు పెద్ద ఎత్తున క్రికెట్ అభిమానులు విచ్చేసే అవకాశముండటంతో ముందుగానే పాసున్న వారికి మాత్రమే అనుమతిస్తామని ప్రకటించడమే కాకుండా ఉదయం 10.30 గంటల్లోపే అనుమతిమిస్తామని అధికారులు ప్రకటించారు. ఆ తరువాత ప్రధాన గ్రౌండ్స్ ద్వారాలు మూసేస్తున్నట్టు తెలిపారు.



శ్రేయస్ అయ్యర్‌తో మాట్లాడుతున్న మాంచూ ఫెర్రర్

మొదటి రోజు జరిగే సి,డి టీమ్ సభ్యులు వీరే

సి టీమ్ : రుతురాజ్ గైక్వాడ్ (కెప్టన్), సాయి సుదరర్శన్, రజత్ పటీదార్, అభిషేక్ పోరేల్ (వికెట్ కీపర్), సూర్య కుమార్ యాదవ్, బి.ఇంద్రజిత్, హృతిక్ షోకీన్, మానవ్ సుథార్, గౌరవ్ యాదవ్, వైశాక్ విజయ్‌కుమార్, అనుశూల్ కాంబోజ్, హిమాన్షు చౌహాన్, మయాంక్ మార్కండేయా, ఆర్యన్ జుయేల్, సందీప్ వారీయర్.

డీ టీమ్ : శ్రేయస్ అయ్యర్ (కెప్టన్), అత్రవ్ థైడీ, యాష్ దుబే, దేవ్‌దూత్ పడిక్కిల్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), రికీ భూయి, షరాన్సు జైన్, అక్షర్ పటేల్, అర్శదీప్ సింగ్, ఆదిత్య ఠాకరే, హర్షిత్ రాణా, తుషార్ దేశ్‌పాండే, ఆకాశ్ సేన్‌గుప్తా, కెఎస్.భరత్ (వికెట్ కీపర్), సౌరబ్ కుమార్.

మహిళల రక్షణలో ప్రభుత్వాల నిర్లక్ష్యం

సెమినార్‌లో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి



సెమినార్‌లో విద్యార్థినితో మాట్లాడిస్తున్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

మహిళా రక్షణలో ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణితో దేశంలో తరచూ ఏదో ఒక చోట అత్యాచాలు, దాడులు, హత్యల ఘటనలు చేసుకుంటున్నాయని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి విమర్శించారు. దేశంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు, రక్షణ అన్న అంశాలపై ఐద్వా ఆధ్వర్యంలో బుధవారం నాడు అనంతపురం కెఎస్ఎన్ ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో సెమినార్‌ను నిర్వహించారు. కెఎస్ఎన్ డిగ్రీ బాలికల కళాశాల విద్యార్థిని మాధురి అధ్యక్షతన వహించిన ఈ కార్యక్రమంలో రమాదేవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దాడులను అరికట్టాల్సిన ప్రభుత్వాలు సంఘటన జరిగినప్పుడు హడావుడి చేయడం తప్పా, వాటిని నిర్మూలించడం, నియంత్రించడంలో అలసత్వం వహిస్తున్నాయని విమర్శించారు. మహిళలపై అత్యాచారాలు. హత్యలు దాడులు నియంత్రించడానికి మద్యం, డ్రగ్స్, సెక్సువల్ వీడియోల వెబ్‌సైట్లను సంపూర్ణంగా అరికట్టాలని డిమాండ్ చేశారు. డాక్టర్ సుమన మాట్లాడుతూ కోల్‌కత్తా వైద్యురాలి ఘటనలో అనేక లోపాలు కనిపిస్తున్నాయని తెలిపారు. సమాజంలో మద్యం, డ్రగ్స్‌ను అరికడితే తప్ప అత్యాచారాలను అరికట్టలేమని. ఆ దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉమెన్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యురాలు బృంద మాట్లాడుతూ కొందరు మగపిల్లలు చేసే మోసాల భారినపడకుండా జాగ్రత్తంగా మసలుకుని బంగారు భవిష్యత్తును తీర్చుదిద్దు కోవాలని సూచించారు. రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ మాట్లాడుతూ బసవిని, జోగిని ఆచారాలు, కాపు పంచాయతీలు నేటికీ కొనసాగడం సమాజానికి సిగ్గుచేటుగా ఉందన్నారు. ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి మాట్లాడుతూ విద్యార్థినులకు వారుంటున్న ప్రాంతాలు, కళాశాలలు ఎక్కడైనా ఏదైనా సమస్యలు తలెత్తితే వెంటనే తల్లిదండ్రులు, కళాశాల అధ్యాపకుల బందానికి తెలియజేయాలని సూచించారు. సమస్యలను ధీటుగా ఎదుర్కొనే ధైర్యంతో విద్యార్థినులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు డాక్టర్ ప్రసూన, కెఎస్ఎన్ బాలికల డిగ్రీ కళాశాల అధ్యాపకులు రాజగోపాల్, అరుణ, మహిళా సంఘం నాయకురాలు కుమారి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు శ్యామల, జిల్లా నాయకులు చంద్రిక, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్, మహిళ కన్వీనింగ్ కమిటీ కార్యదర్శి రజిత పాల్గొన్నారు.

ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
మడకశిర
ప్రత్యేక అనుబంధం శ్రీ సత్యసాయి జిల్లా
8 పేజీలు గురువారం 05-09-2024



మడకశిరను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

ఎమ్మెల్యే ఎంఎస్. రాజు

రాష్ట్రంలోనే మడకశిర నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్. రాజు పేర్కొన్నారు. తనపై ఎంతో నమ్మకంతో ఓట్లువేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని ఈసందర్భంగా ఆయన అన్నారు.

పూర్తి వార్త... 3వ పేజీలో...



అప్పటి బండకొండ... ఇప్పటి గుడిబండ..!

అద్భుతమైన కట్టడాలు - శిల్పకళా చిత్రాలు



గుడిబండలోకి కోట ముఖద్వారం



గుడిబండ కొండపై ఉన్న మల్లేశ్వర స్వామి ఆలయం

ప్రజాశక్తి-గుడిబండ

శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలో గుడిబండ ఓ మండల కేంద్రం. జిల్లా సరిహద్దున ఉన్న ఈ గ్రామం ఆవిర్భావానికి ఓ ప్రత్యేకత ఉంది. అపట్లో బండకొండగా ప్రాచుర్యం పొందిన ఈ ఊరు కాలక్రమంలో గుడిబండగా మారింది. క్రీస్తు పూర్వం 17వ శతాబ్దం క్రితం గుడిబండ కోటలో రాహుత్తమహరాయ అనే మహరాజు పాలన సాగిస్తుండేవాడు. 90 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కొండపై నల్లేశ్వరస్వామి ఆలయం ఉంది. కొండపైన సుందరమైన కొలనులు కోటగోడలు, బందీఖానా, నందివిగ్రహం, ఫిరంగులు, స్వరంగాలు దర్శనమిస్తాయి. పూర్వీకులు చెక్కిన శిల్పాలు, రాతలు నేటికీ దర్శనమిస్తాయి. ఇవేకాక గుడిబండపై ఉన్న కొలనులో నిమ్మకాయ వేస్తే కొండకు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న మోరుబాగల్ చెరువులో ఆ నిమ్మకం తేలుతుందని పూర్వీకులు చెబుతుంటారు. ఇలాంటి కొండపై అప్పట్లో కోటను నిర్మించేందుకు రాజులు నానాతంటాలు పడ్డారని, ఒక పక్క నిర్మిస్తే మరొపక్క నిర్మాణం కూలిపోయినట్లు చరిత్ర చెబుతోంది. అయితే ఎంతో పట్టుదల, అకుంటిత దీక్షతో అప్పటి రాజులు కొండపై కోటను నిర్మించినట్లు తెలుస్తోంది. గుడిబండ కొండపైకి వెళ్లేందుకు సరైన మెట్ల సౌకర్యం ఉండేది కాదు. దీంతో పర్యాటకుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొండపై ఉన్న నల్లేశ్వరస్వామి ఆలయం కూడా ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. ఆలయానికి మరమ్మతులు చేసి పూర్వవైభవం తెచ్చేందుకు గ్రామానికి చెందిన పలువురు యువకులు గతకొంతకాలంగా శ్రమిస్తున్నారు. గుడిబండలో ప్రసిద్ధిగాంచిన మైరాడా ప్రాజెక్టు ఆధ్వర్యంలో కూడా కొంత వరకు ఆలయ మరమ్మతు పనులు జరిగాయి. గుప్తనిధుల వేటగాళ్లు ఇక్కడున్న నంది విగ్రహాన్ని ధ్వంసం చేశారు. దానికి స్థానంలో గ్రామస్తులు మళ్లీ నూతన నంది విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆలయం కొండపైకి ప్రస్తుతం కొంత వరకు మెట్లు, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందిస్తే గుడిబండ కోట మరింత అభివృద్ధి చెందుతుందని చెబుతున్నారు.

నాటి మడకలపల్లి నేటి మడకశిర

తెలుగు, కన్నడ సమ్మిళిత కేంద్రం

ప్రజాశక్తి- మడకశిర

తెలుగు, కన్నడ భాషల సమ్మిళిత ప్రాంతం మడకశిర. కర్నాటక సరిహద్దు ప్రాంతం కావడంతో ఇక్కడ కన్నడ సంప్రదాయాలు కనిపిస్తాయి. నియోజకవర్గ పూర్వ చరిత్ర.. మడకశిర ప్రాంతాన్ని పూర్వం పాలేగాళ్లు పరిపాలించారు. మడకలపల్లిగా పిలవబడుతున్న ఈ ప్రాంతం కాలక్రమంలో మడకశిరగా మారింది. విజయనగర రాజుల కాలంలో మైసూరు సిరా నాయకులు మడకశిరను నిర్మించినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. బీజాపూర్



సుల్తాన్ల దండయాత్రల వల్ల రాజ్యాన్ని కోల్పోయిన వీరికి ప్రత్యామ్నాయంగా రత్నగిరి మడకశిరను ఇచ్చారు. 1520లో స్థానిక నాయకుడు రత్నగిరి సర్జప్ప రాయప్పరాజా అడవిని చదును చేసి ఇక్కడ ఓ గ్రామాన్ని, ఆంజనేయస్వామి దేవాలయాన్ని కట్టించాడని కథనం. 1728లో మరాఠాల చేతిలోకి వెళ్లింది. మురారిరావు ఇక్కడ ఒక కోట మహల్‌ను నిర్మించాడు. హిందూరావుగా పేరొందిన మురారిరావు తండ్రి సిద్ధోజిరావు కూడా ఇక్కడే మరణించాడని, తూర్పున సమాధి అతనిదేనని పేర్కొంటున్నారు. 1762లో మడకశిరను హైదర్‌అలి ఆక్రమించుకున్న రెండేళ్ల తర్వాత ఈ ప్రాంతంపై పట్టు క్షీణించడంతో మురారి రావు మడకశిరను తిరిగి చేజెక్కించుకున్నారు. ఒకవైపు నుంచి చూస్తే మడకశిర మడక ఆకారంలోనూ, మరో వైపు నుంచి మడకశిర కొండసింహం ఆకారంలో కనిపించడం ప్రత్యేకత.

వ్యవసాయమే జీవనధారం

నియోజకవర్గ ప్రజలు ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. నీటిపారుదల సౌకర్యాలు లేకపోవడంతో ఇక్కడ రైతులు వర్షాధార పంటలు సాగు చేస్తున్నారు. దశాబ్ద కాలంగా వర్షాలు కురకపోవడం, చెరువులకు నీరు చేరకపోవడంతో చెరువులు, బోర్ల కింద ఆయకట్టు తగ్గుతూ వచ్చింది. భూగర్భ జలాలు అడగంటిపోయి బోర్లు ఎండిపోవడంతో దాదాపు 30 ఏళ్లుగా సాగు చేస్తున్న తోటలు కూడా ఎండు ముఖం పట్టే పరిస్థితి నెలకొంది.

పరిశ్రమల వైపు వడివడిగా అడుగులు

నియోజకవర్గంలో పరిశ్రమల వైపు ఇప్పుడిప్పుడే అడుగులు పడుతున్నాయి. మడకశిర సమీపంలోనే బ్యాగార్లపల్లి క్రాస్ వద్ద గార్మెంట్స్ పరిశ్రమ ఏర్పాటు చేశారు. చీపులేటి వద్ద మరో 10 వేల మందికి ఉపాధి కల్పించేలా పెద్ద ఎత్తున గార్మెంట్స్ పరిశ్రమ నెలకొల్పుతున్నారు. నీలకంఠాపురం గ్రామంలో గార్మెంట్స్ పరిశ్రమ ప్రస్తుతం మూత పడింది. ఆర్.అనంతపురం వద్ద 1600 ఎకరాల భూమిని పరిశ్రమల కోసం సేకరించారు. అలాగే సి.కొడగేపల్లి, కేతేపల్లి, తదితర గ్రామాల్లో రసాయన పరిశ్రమల పేరుతో వందల ఎకరాలు భూములు తీసుకున్నారు. ఆ భూముల్లో పరిశ్రమలు నెలకొల్పితే ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కానుంది.



ప్రసిద్ధ ఆలయాలు

నియోజకవర్గ పరిధిలోని హేమావతిలో హెంజరా సిద్దేశ్వరస్వామి ఆలయానికి ఎంతో ప్రాశస్త్యం ఉంది. శివుడు మానవ రూపంలో నెలకొని ఉండటం ఇక్కడ ప్రత్యేకత. రత్నగిరిలో వెలసిన కొల్లాపురమ్మ ఆలయం మడకశిర మండలం భక్తరహళ్లిలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి, పిల్లడగుంట ఆంజనేయస్వామి ఆలయాలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. పట్టణంలో షిరిడీ సాయినాథుడి ఆలయం పర్యాటకంగా అభివృద్ధి చెందింది.



సమస్యలు..

మడకశిరలో ఉపాధి అవకాశాలు లేకపోవడంతో యువత కర్నాటక ప్రాంతానికి వలస వెళుతుంది. ఈ ప్రాంతంలో పండించిన వాణిజ్య పంటలకు స్థానికంగా మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో ఇతర మార్కెట్లపై ఆధార పడాల్సి వస్తుంది. ఈ ప్రాంతంలో రెండు చోట్ల రిజర్వాయర్లు ఏర్పాటు చేసి శాశ్వతంగా తాగు, సాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది. కర్నాటక ప్రాంతం ఆనుకొని ఉండడంతో రవాణా సౌకర్యాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. అంతర రాష్ట్ర సర్వీసులు ఏర్పాటు చేయాలి. పరిశ్రమల కోసం భూములు సేకరించిన వారికి ఇంకా కొంతమందికి పరిహారం అందాల్సి ఉంది. పరిశ్రమల కోసం సేకరించిన భూముల్లో పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి. రైల్వే లైన్ పూర్తి చేసి ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచాల్సి ఉంది. చింతపండు, వక్క అధికంగా ఉత్పత్తి అవుతున్నా మార్కెట్ సౌకర్యం లేదు. నియోజకవర్గంలోని ప్రతి చెరువునూ కృష్ణానది జలాలతో నింపితే ఈ ప్రాంతంలో తాగు, సాగు నీటి సమస్య పరిష్కారం అవుతుంది.

మడకశిర నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా



ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

ప్రజాశక్తి-మడకశిర

మడకశిర నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పని చేస్తానని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత రాయలసీమలోని మడకశిర నియోజకవర్గం పరిధిలోని గుండుమల గ్రామంలో ఆగస్టు 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ సమయంలో నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి హామీలు ఇచ్చారు. అందులో ఒకొక్కటిగా నెరవేరుస్తున్నారని ఇప్పటికే సిఎంఒ కార్యాలయం నుంచి ప్రతిపాదనలు రావడంతో కార్యక్రమాలు చేపట్టామన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో హంద్రీనీవా పథకంలో భాగంగా మడకశిర బైపాస్ కెనాల్ అలైన్‌మెంట్‌ను మార్పు చేసి గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి మడకశిర చెరువుకు నేరుగా ఆ నీరు చేరేలా మడకశిర పెనుకొండ ఆర్అండ్‌బి రహదారికి సమాంతరంగా నిర్మిస్తూ ఆర్.అనంతపురం వద్ద ఉన్న ఎపిఐఐసి పారిశ్రామికవాడ మీదుగా కాలువ కాలువ నిర్మాణం చేపట్టాలని, అలాగే నియోజకవర్గంలోని హంద్రీనీవా కాలువ పనులు వెడల్పు చేసి తక్కువ సమయంలోనే అన్ని చెరువులకు నీరు చేరేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రిని కోరామన్నారు. హంద్రీనీవా పథకంలో నియోజకవర్గంలోని గుడిబండ మండలం రాళ్లపల్లి వద్ద, రొళ్ల మండలం రత్నగిరి వద్ద రిజర్వాయర్లు నిర్మించి తాగు, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరామన్నారు. మడకశిర మండలంలోని ఆర్.అనంతపురం వద్ద ఎపిఐఐసి ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన 1,600 ఎకరాల పారిశ్రామికవాడలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలోని నిరుద్యోగ యువతీ, యువకులను ఆదుకోవాలని, ఈ ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి దోహదం చేయాలని విన్నవించామన్నారు.

అమరాపురం మండల కేంద్రంగా వక్క మార్కెట్ నిర్మాణానికి గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో జీవో ఆర్టీ నంబర్ 31 ద్వారా రూ. 3.65 కోట్లు మంజూరు చేశారన్నారు. అయితే గత వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రారంభానికి నోచుకోలేదన్నారు. ఆ వక్క మార్కెట్ నిర్మాణాన్ని వెంటనే చేపట్టి ఈ ప్రాంత వక్క రైతులను ఆదుకోవాలని విన్నవించామన్నారు. అలాగే పట్టణం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణానికి గత టిడిపి ప్రభుత్వంలో రూ. 60 కోట్లు మంజూరు చేసి శకుంస్థాపన చేశామన్నారు. ఆ పనులను కూడా గత జగన్ ప్రభుత్వం ప్రారంభింకపోవడం శోచనీయమన్నారు. వెంటనే రింగురోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయించి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో తీవ్రమైన తాగునీటి ఎద్దడి ఉన్న కారణంగా శాశ్వత పరిష్కారం కోసం ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో సమీక్షించి ప్రతిపాదనలు సిద్ధం చేయించామని, వాటన్నింటినీ యథావిధిగా ఆమోదించి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరామన్నారు. కర్నాటక రాష్ట్రంలోని వసంతనరసాపురం పారిశ్రామికవాడ పక్కనే అగళి మండలంలోని గాయత్రీ కాలనీ వద్ద ప్రభుత్వ భూమి పెద్దఎత్తున విస్తరించి ఉన్న కారణంగా ఈ ప్రాంతాన్ని ఎపిఐఐసి ఆధ్వర్యంలో అభివృద్ధి చేసి పరిశ్రమల స్థాపించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరామన్నారు.

నియోజకవర్గంలో అర్ధాంతరంగా నిలిగిపోయిన ఎంజెపి పాఠశాల భవనాలు, మడకశిర మండలంలోని గుండుమల గ్రామం వద్ద బాలుర కోసం, గుడిబండ వద్ద బాలికల కోసం టిడిపి ప్రభుత్వంలో మంజూరు చేసిన భవనాలను వెంటనే పూర్తి చేయించేందుకు చర్యలు చేపట్టాలని విన్నవించామన్నారు. చారిత్ర నేపథ్యం, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన గుండుమల ప్రాంతంలో ప్రజల ఆశయమైన సప్తదేవత నిలయ సమూహాన్ని సిఎస్ఆర్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని, మడకశిరను రెవెన్యూ డివిజన్‌గా గుర్తించాలని, రెవెన్యూ డిజిపి అండ్ కార్యాలయాన్ని మంజూరు చేయాలని కోరామన్నారు. నియోజకవర్గంలో లో వోల్టేజీ సమస్యను అధిగమించేందుకు రొళ్ల, అగళి మండలాలకు మధ్య 132 కె.వి సబ్‌స్టేషన్లు మంజూరు చేయాలని, ఆమిదాలగొంది, గుండుమల, హీరేతుర్పి, రాళ్లపల్లి, రంగనహళ్లి, ఎం.రాయపురం, చిట్నడుకు వద్ద 33-11 కె.వి సామర్థ్యం కలిగిన సబ్ స్టేషన్లు మంజూరు చేయాలని కోరామన్నారు.

జిల్లా కేంద్రమైన పుట్టపర్తి నుంచి ప్రారంభమై ఎన్‌హెచ్-7, ఎన్‌హెచ్-44లను అనుసంధానం చేస్తూ పెనుకొండ, మడకశిర, గుడిబండ, అమరాపురం మండలాలను కలుపుతూ కర్నాటకలోని హిరియూరుకు నేషనల్ హైవే లింక్ రోడ్డు మంజూరు చేయాలని కోరామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అంతర్గత రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్షించి ప్రతిపాదనలు సిద్ధం చేశామని వాటన్నింటినీ మంజూరు చేయాలని కోరమన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఆర్అండ్‌బి రహదారులను మంజూరు చేసినా వాటిని గత వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని వాటన్నింటినీ యథావిధిగా తిరిగి మంజూరు చేయాలని కోరామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి చేయాల్సిన రోడ్లపై అధికారులతో సమీక్షించి ప్రతిపాదనలు సిద్ధం చేశామని వాటన్నింటినీ మంజూరు చేయాల్సిందిగా కోరామన్నారు. రొళ్ల మండలంలోని రత్నగిరి, గుడిబండ మండలంలోని మందలపల్లి గ్రామపంచాయతీ కేంద్రాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గుడిబండలో డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. నియోజకవర్గంలో నెలకొల్పిన ప్రభుత్వ డిప్లొమా కళాశాలల్లో (అగ్రికల్చర్, హార్టికల్చర్, వెటర్నరీ) గ్రాడ్యుయేషన్ కోర్సులు మంజూరు చేయించడంతో పాటు ఉన్నత విద్య అయిన బిఎస్సీ అగ్రికల్చర్, బిఎస్సీ హార్టికల్చర్, బివిఎస్సీ కోర్సుల కోసం విద్యార్థులు సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే చదువుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రికి విన్నవించగా సానుకూలంగా స్పందించి వరాల జల్లు కురిపించారన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఐదేళ్లలో నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు తెలిపారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

ప్రజాసేవలో పారిశ్రామికవేత్తలు చిత్తయ్య, నాగభూషణ

స్వగ్రామాలు హెచ్.గొల్లహట్టి, దాసరిపల్లి అభివృద్ధికి కృషి

లక్షలాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు

ప్రజాశక్తి- గుడిబండ

ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి నాడు కార్మికులుగా చేరి నేడు పారిశ్రామికవేత్తలుగా ఎదిగి తాము సంపాదించిన దాంట్లో కొంతైనా వెచ్చించి పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలని గ్రామాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తూ ప్రజల మన్ననలు పొందుతూ ముందుకు సాగుతున్నారు. మడకశిర నియోజక వర్గం గుడిబండ మండలంలోని హెచ్.గొల్లహట్టి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పారిశ్రామికవేత్త కసాపురం చిత్తయ్య, గుడిబండ మండలంలోని దాసరపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పారిశ్రామికవేత్త నాగభూషణం. కొన్నేళ్లుగా గ్రామంలో ఏ చిన్న కార్యక్రమం జరిగినా గ్రామ పెద్దలతో కూర్చుని చర్చించి ఆయా కార్యక్రమాలకు అవసరమైన నిధులు సమకూరుస్తున్నారు. గ్రామంలో కుల, మత భేదాలకు అతీతంగా కక్షలు, కార్పణ్యాలు లేకుండా అందరూ కలిసిమెలిసి బతికేలా ప్రజలను ఏక తాటిపైకి తీసుకొచ్చి గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. బెంగళూరులో స్థిరపడ్డ ఈ పారిశ్రామికవేత్తలు ఇద్దరూ గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధిని తెలుసుకుందాం..

కసాపురం చిత్తయ్య రెక్కాడితే గానీ డొక్కాడని ఓ నిరుపేద కుటుంబంలో జన్మించారు. ఆర్థిక స్తోమత లేక కర్నాటకలోని కసాపురంలో ఉన్న తన పెద్దమ్మ ఇంటికి వెళ్లి అక్కడ 9వ తరగతి వరకూ చదువుకొని ఆపై బెంగళూరుకు వలస వెళ్లారు. అక్కడ చిన్న చిన్న పనులు చేసుకుంటూ ఓ ఫ్యాక్టరీలో కార్మికుడిగా చేరారు. కసి, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ఉన్నత స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో పని చేశారు. పనిలో చిత్తయ్య నైపుణ్యాన్ని గర్తించిన ఆ ఫ్యాక్టరీ యజమాని సూపర్వైజర్‌గా ఉద్యోగోన్నతి కల్పించారు. ఆ తర్వాత చిత్తయ్య అంచెలంచెలుగా ఎదుగుతూ ఫ్యాక్టరీ యజమానిగా ఎదిగి నేడు బెంగళూరులో రెండు ఫ్యాక్టరీలు స్థాపించారు. ఒకరొక్క ఫ్యాక్టరీలో 100 నుంచి 150 మంది వరకూ ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులకు ఉపాధి కల్పిన్నారు. మరోవైపు పుట్టిన గడ్డను మరువకుండా ఏటా స్వగ్రామం హెచ్.గొల్లహట్టి గ్రామంలో నిర్వహించే ఆంజనేయస్వామి, మారెమ్మ, గౌడచంద్రమ్మ, తదితర ఉత్సవాలకు లక్షలాది రూపాయలు విరాళం అందించడంతో పాటు కుటుంబ సమేతంగా ఆయా ఉత్సవాల్లో పాల్గొంటున్నారు. గ్రామంలో ఏ ఒక్కరికి ఏ చిన్న ఒక కష్టం వచ్చినా తానున్నానంటూ వారికి భరోసా ఇస్తూ కష్టంలో ఉన్న వారికి ఆర్థిక సహాయం అందిస్తూ ఆపద్బాంధవుడిలా మారారు. చిత్తయ్య సతీమణి భాగ్యమ్మ బెంగళూరులోని విధానసౌధలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ డిపార్టుమెంట్ పరంగా ప్రజలకు అనేక సేవలందిస్తూ భర్త చిత్తయ్య మార్గంలో నడుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. వీరికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు జస్వంత్ యాదవ్, చిన్న కుమారుడు అజిత్‌యాదవ్. ఇద్దరూ ఇంజినీరింగ్ విద్యను పూర్తిచేసి ఓ వైపు ఫ్యాక్టరీని నడుపుతూ మరోవైపు తండ్రి బాటలో నడుస్తూ సేవా కార్యక్రమాల్లో తండ్రితో పాటు పాలు పంచుకుంటున్నారు.

దాసరపల్లి గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త నాగభూషణ ఓ నిరుపేద చిన్న కుటుంబంలో జనించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేని కారణంగా అతి చిన్న వయసులోనే పొట్టకూటి కోసం బెంగళూరుకు వలస వెళ్లారు. అక్కడ చిన్న చిన్న పనులు చేసుకుంటూ, అరటి పండ్ల వ్యాపారం చేసుకుంటూ అంచెలంచెలుగా ఎదిగి నేడు బెంగళూరులో ఓ పెద్ద అరటిపండ్ల మండీ ఏర్పాటు చేసి విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగారు. ఈయన ఇటీవల స్వగ్రామం దాసరపల్లిలో రూ. 40 లక్షల వరకూ వెచ్చించి, ఆంజనేయస్వామి విగ్రహం, నాగులకట్ట ప్రతిష్టాపన కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. చేపట్టారు. ఇలా ఆ ఇద్దరూ నాడు పొట్టకూటి కోసం బెంగళూరు వెళ్లి చిన్న చిన్న పనులు చేసుకుంటూ అంచెలంచెలుగా ఎదిగి నేడు పారిశ్రామికవేత్తలుగా బెంగళూరులో స్థిరపడి పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటున్నారు. ఒకే పంచాయతీకి చెందిన వారు వారి వారి గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.



పారిశ్రామిక వేత్త నాగభూషణ్‌ను సన్మానిస్తున్న దృశ్యం



ఆలయ అభివృద్ధికి సాయం చేస్తున్న చిత్తయ్య దంపతులు

చరిత్ర వైభవాన్ని చాటే రత్నగిరి కోట

ప్రజాశక్తి- మడకశిర

13వ శతాబ్దంలో పెనుకొండ రాజుల సంస్థానంలో సిరా సంస్థానం ఉండేది. వీరి ఏలుబడిలో పాలేగాళ్లు అనేటటువంటి పాలకులు ఈ రత్నగిరి ప్రాంతాన్ని పరిపాలించినట్లు ఇక్కడి చారిత్రక ఆధారాలు తెలియజేస్తున్నాయి. వీరి చారిత్రక నేపథ్యానికి సంబంధించి అనేక గాథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. కన్నడ ప్రాంతంలో వీరిని నాయకులని అంటారు. పాలేగాళ్ల వంశంలో రంగప్ప రాజు, సర్జప్ప రాజు అనే పేర్లతో కొందరు రత్నగిరి ప్రాంతాన్ని తమ ఆధీనంలో ఉంచుకొని చుట్టుపక్కల ఉన్న ఇతర సంస్థానాలు రాజ్యాలపై దాడి చేసి వారి సంపదను దోచుకునేవారు. వీరు గెరిల్లా పోరాటంలో, ఖడ్గ విద్యలో మంచి నేర్పరులని చెబుతారు. రత్నగిరి కోటకు సమీపంలో మధుగిరి అనే ప్రాంతం ఉంది. ప్రస్తుతం ఇది కర్నాటక రాష్ట్రంలో ఉంది. మధుగిరిని ఏలే బక్కెప్ప గౌడ అనే రాజు, రత్నగిరి పాలేగాళ్లు అయినటువంటి చిన్నతనంలో ముస్లిం సర్దారుల నుంచి ఒక చాకలి వాని సహాయంతో కాపాడాడు. రంగప్ప రాజు చిన్నతనం నుంచి ఖడ్గ విద్యలో నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. రత్నగిరి పాలేగాళ్లు ఈ ఖడ్గ విద్య చతురతో అనేక ప్రాంతాలపై మెరుపు దాడులు చేసేవారు. ఆ విధంగా పాలేగాళ్ల ఏలుబడిలో రత్నగిరి కోటలు ప్రసిద్ధి చెంది వైభవాన్ని చాటుకున్నాయి. ఆ తర్వాత విజయనగర రాజుల సామ్రాజ్య విస్తరణలో




రత్నగిరి కోట కూడా కలిసిపోయింది. ఈ రాజుల ఆధ్వర్యంలో ఇక్కడ అనేక దేవాలయాలు వెలిశాయి. అప్పటి కర్నాటక ప్రాంతంలో మైసూరు రాజ్యాన్ని పాలిస్తున్న హైదర్ అలీ, అతని కుమారుడు టిప్పు సుల్తాన్ రత్నగిరి కోటపై దండయాత్రలు చేశారు అప్పటి నుంచి ఈ కోటలు వైభవాన్ని కోల్పోయి శిథిలావస్థకు చేరుకున్నాయి. ఈ చారిత్రక నేపథ్యానికి సజీవ దృశ్యాలుగా ఇప్పటికీ ఈ కోట శిథిలాలు ఉన్నాయి. పాలేగాళ్ల ఏలుబడిలో ఉన్న రత్నగిరి కోట ప్రాంగణం అనేక కళలకు నిలయమైంది. వైష్ణవ, జైన దేవాలయాలు, కోట ప్రవేశ ద్వారాలు, బురుజులు, చుట్టుపక్కల అనేక ప్రసిద్ధ కట్టడాలు ఈ ప్రాంతంలో నిర్మించబడ్డాయి. కోట ప్రాణాంగంలో రంగనాథస్వామి దేవాలయం ఉంది.



ఇక్కడి ప్రజలు రంగప్ప రాజునే రంగనాథస్వామిగా ఆదరిస్తున్నారని, ఇది వైష్ణవ ప్రభావాన్ని చాటుతుందని ప్రజలు చెబుతారు. రత్నగిరి కోటకు పక్కనే కృష్ణప్పరాజు గుడి అని పిలువబడేటువంటి ఒక అద్భుతమైన కట్టడం ఉంది. ఈ భవనం ప్రాముఖ్యత గురించి ఇక్కడ రక రకాల కథనాలు ప్రచారంలో ఉన్నాయి. ఇక్కడి శిల్ప కళ పశ్చిమ రాజ్యం శిల్పకళను పోలి ఉంటుంది. సాధారణంగా ప్రతి దేవాలయానికి తూర్పున సింహ ద్వారం ఉంటుంది. కానీ ఇక్కడ పడమటి దిశలో ఉంది. దక్షిణాన యోగి ధ్యాన ముద్రలో ఒక శిల్పం ఉంది. దీంతో యోగి ధ్యాన మందిరం అని పిలుస్తారు. భవనం మధ్య భాగంలో ఒక పెద్ద బండరాయిని చెక్కి నాట్య గత్తెల కోసం నిర్మించబడిందని, ఇక్కడ రాజు సేవకురాళ్లు నాట్య ప్రదర్శన ఇచ్చే వారిని కథనం. రత్నగిరి కోటకు సమీపంలో రంగాపురం అనే చిన్న గ్రామం ఉంది. ఇక్కడ గోపాలకృష్ణ ఆలయం ఉంది. అప్పటి రాజులు ఈ ఆలయాన్ని ఎత్తయిన గుట్టపై నిర్మించి విగ్రహం ప్రతిష్టాపన చేశారు. రత్నగిరి సమీప ప్రాంతాల్లో అనేక పురాతన బావులు ఉన్నాయి. కొన్నింటిలో అంత్ణపురం స్త్రీల స్నానవాటికలుగా, మరికొన్ని తాగునీటి కోసం వినియోగించేవారు. శత్రు రాజులు కోటను ముట్టడించడానికి వచ్చినప్పుడు కోట ముఖ ద్వారాలను మూసివేసి కొన్ని రోజులు రాజులతో పాటు ప్రజలు కోటలోని ఉండేవారని చెబుతుంటారు. అందుకోసమే రాజులు కోట ప్రాంగణంలో బావులు నిర్మించారని ప్రసిద్ధి. కోట గోడలు కూడా ఏడు వాకిళ్లతో కూడిన విభిన్న కట్టడాలు. మొదట కంపలతో కంచె వేసేవారు తర్వాత మట్టి కోటలు ఆ తరువాత రాళ్లతో నిర్మించుకునేవారు. శత్రువుల దాడుల నుంచి రక్షించడానికి ఈ రకమైన ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడికి సమీపంలోనే గంగమ్మ బావి ఉంది. ఈ బావి నీరు విశిష్టమైన ప్రభావం కలిగి ఉన్నాయని ఈ ప్రాంత ప్రజలు చెప్పుకుంటుంటారు. కర్నాటక, ఆంధ్ర ప్రాంతం నుంచి ప్రతి సోమ, శుక్రవారం సంతానం లేని స్త్రీలు గంగమ్మకు పూజలు జరిపించడం, ఆ బావిలోని నీళ్లను తాగి మొక్కుబడి చెల్లించుకుంటారు. ఇక్కడ అనేక మత సంప్రదాయాలను ప్రజలు గౌరవిస్తారు. జైన మతాన్ని కూడా ప్రజలు ఆచరిస్తున్నారు.





మూతపడ్డ పాలశీతలీకరణ కేంద్రాలు

ఇబ్బందుల్లో పాడి రైతులు

ప్రజాశక్తి మడకశిర

నియోజకవర్గ వ్యాప్తంగా పాలశీతలీకరణ కేంద్రాలు మూతపడటంతో పాడి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాలశీతలీ కరణ కేంద్రాలను గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో అవి మూతపడ్డాయి. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఐదు మండలాలలో భవనాలు నిర్మించి పాడి రైతుల నుండి ప్రభుత్వము పాలను సేకరించేది. మడకశిర, గుడిబండ, అమలాపురం మండల కేంద్రాలలో యంత్రాలను కూడా ఏర్పాటు చేసింది. గత వైసిపి ప్రభుత్వం పూర్తిగా ఐదు మండలాలలో వాటిని నిరుపయోగంగా మార్చేసింది. దీంతో విదిలేని పరిస్థితిలో పాడి రైతులు తమ పాలను కర్నాటక ప్రాంతంతో పాటు ఇతర ప్రాంతాలకు తరలించి జీవనాధారం సాగించేవారు. ఇటీవల మడకశిరలో ప్రైవేట్ డైరీలు ఏర్పాటు చేయడంతో రైతులు పాలను ప్రైవేట్ డైరీ కు వేయాల్సి వచ్చింది. అయితే నిరుపయోగంగా ఉన్న పాలసీతల కేంద్రాలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రారంభిస్తే పాడి రైతులకు ఎంత అనుకూలంగా ఉంటుంది.

గెలవగానే ప్రజల్లోకి..

ఉదయం 6 గంటలకే ప్రజల్లోకి..టీ తాగుతూ స్థానికులతో మమేకం..
సమస్యలు తెలుసుకుని అప్పటికప్పుడు పరిష్కారం..ప్రజల మన్ననలు పొందుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు


అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

ప్రజాశక్తి-మడకశిర

నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు విశేష కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. సాధారణ ఎన్నికల్లో చివరి నిమిషంలో ఎంఎస్ రాజుకు టికెట్ ప్రకటించినా ఆయన చాణక్యత, చతురతతో విజయాన్ని అందుకున్నారని చెప్పవచ్చు. ఎమ్మెల్యేగా గెలవగానే ఆయన విదేశాలకో.. విహార యాత్రలకో వెళ్లలేదు. గెలిచినప్పటి నుంచే సాధారణ వ్యక్తిలా ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలకు అప్పటికప్పుడే పరిష్కార మార్గాలు చూపుతూ నియోజకవర్గంలో తనదైన ముద్ర వేసుకున్నారు. ఏగ్రామంలో ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తున్నారు. పట్టణంలో ఇంటింటికీ మంచినీరు ఇవ్వడంతో భాగంగా తన మొదటి నెల జీతాన్ని రూ.1.75లక్షలను కుటుంబ సమేతంగా వెళ్లి మున్సిపల్ అధికారులకు అందజేశారంటే ప్రజలపై ఆయనకు ఉన్న ప్రేమ అర్థం అవుతుంది. అంతేగాక ఇటీవల గుడిబండ, రొళ్ల మండలాల్లో అతిసార వ్యాధితో 9 మంది మరణించగా వారి కుటుంబాలను ఆదుకోవడానికి తనవంతుగా కుటుంబానికి ఒక్కొక్క కుటుంబానికి రూ.వేల చొప్పున రూ.1.80లక్షలను సొంత నిధులు అందజేశారు. ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు మొట్టమొదటిసారిగా జిల్లాలోని మడకశిర నియోజకవర్గంలోని గుండుమలకు రప్పించడంలో ఎంతో కృషి చేశారని చెప్పవచ్చు. సిఎం గుండుమల వచ్చిన సందర్భంలో నియోజకవర్గానికి వరాల జల్లు కురిపించిన విషయం తెలిసిందే. ఇదంతా ఎంఎస్ రాజు ముందు చూపు అని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఉదయం 6 గంటలకే పట్టణ ప్రజలతో మమేకమై కాలనీల్లో పర్యటిస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇలాంటి ఎమ్మెల్యేను గతంలో తాము ఎన్నడూ చూడలేదని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. అదేవిధంగా పాఠశాలల తనిఖీలకు వెళ్లి పరిశీలన చేస్తున్నారు.


మడకశిర-విజయవాడ బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

పాఠశాలలకు వెళ్తే.. ఆయన కూడా ఓ విద్యార్థిలాగానే మారిపోతున్నాడు. ఇందులో భాగంగా విద్యార్థుల్లో కలిసిపోయి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. నియోజకవర్గంలో ఏ ఎమ్మెల్యే కూడా ఇంతవరకూ వసతి గృహాలు, గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన దాఖలాలు లేవని, ఎంఎస్ రాజు వచ్చిన తర్వాతే ప్రతి వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. పాఠశాలల అధ్యాపకులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనం అందించాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. కాలనీల్లో పర్యటించిన సమయంలో విద్యుత్, వీధిలైట్ల వంటి సమస్యలను స్థానికులు తీసుకొచ్చిన వెంటనే అక్కడి నుంచే సంబంధిత అధికారులను ఫోన్ చేసి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేస్తునానరు. ఇటీవల అనంతపురం నుంచి మడకశిర వస్తున్న సందర్భంగా చవిటిపల్లి కాలనీవాసులు నీటి సమస్య ఉందని అడ్డగించి విన్నవించారు. ఇందుకు వెంటనే ఎమ్మెల్యే స్పందిస్తూ 'ఉదయమే మీ కాలనీకి వస్తా' అని మాట ఇచ్చి ఇచ్చిన మాట ప్రకారం కాలనీకి వెళ్లి నీటి సమస్య పరిష్కరించారు. దీంతో కాలనీవాసులు అడిగిన వెంటనే సమస్యను పరిష్కరించిన 'మీరే మా దేవుడు' అంటూ పూలహారాలు వేసి సత్కరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గుండుమలకు వచ్చిన సందర్భంలో గ్రామంలోని ఓబుళమ్మకు పక్కాగృహం, రామప్పకు గొర్రెల పెంపకానికి రూ.60 వేలు మంజూరు చేయడంతో తానే స్వయంగా వెళ్లి భూమిపూజ చేశారు. అదేవిధంగా అమలాపురంలో మార్కెట్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. అలాగే పట్టణంలో ఎన్నో ఏళ్ల నుంచి మధుగిరి సర్కిల్ మార్గమధ్యంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ఇతర ప్రాంతాలకు తరలించాలని స్థానికులు ఎన్నోసార్లు విన్నవించినా ఎవరూ పట్టించుకోలేదు. అయితే ఎమ్మెల్యే రాజు మాత్రం వెంటనే స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరేచోటుకు తరలించేందుకు చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా సంత మార్కెట్‌లో ఎక్కువ సుంకం వసూలు చేయరాదని ఆదేశాలు జారీ చేశారు. రాజధాని ప్రాంతం విజయవాడకు మడకశిర నుంచి కొత్త బస్సులు ప్రారంభించారు. ఇలా ప్రజలకు ఉపయోగకరమైన పనులు చేస్తూ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ప్రజల నుంచి మన్ననలు పొందుతున్నారని చెప్పవచ్చు.


బాధిత మహిళలకు ఆర్థికసాయం అందజేస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, గుండుమల తిప్పేస్వామి


సేవలకు నిలయం 'జ్ఞాన వృక్ష'


విద్యార్థులకు క్రీడా పరికరాలను అందజేస్తున్న జ్ఞానవృక్ష ట్రస్టు సభ్యులు

ఛారిటబుల్ ట్రస్టు ద్వారా విశేష సేవలు
ఛైర్మన్ మైనగానపల్లి వరప్రసాద్

ప్రజాశక్తి-గుడిబండ

తండ్రి పాండురంగప్ప జ్ఞాపకార్థం కోసమే జ్ఞానవృక్ష ఛారిటబుల్ ట్రస్టును ఏర్పాటు చేసినట్లు ఛైర్మన్ మైనగానపల్లి వరప్రసాద్ తెలిపారు. 2012 జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా ట్రస్టును ఏర్పాటు చేసి మొట్ట మొదటిసారిగా మైనగానపల్లి ప్రభుత్వ పాఠశాలలో ట్రస్టు ద్వారా ఒక్క విద్యార్థికి సాయం అందించామన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ట్రస్టు ద్వారా 3వేల మంది విద్యార్థులకు అటు కర్ణాటక, ఇటు ఆంధ్ర ప్రభుత్వ పాఠశాలలో సేవలు అందిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, స్టేషనరీ క్రీడా సామగ్రి, 10వ తరగతి విద్యార్థులకు గైడ్‌లు, స్టడీ మెటీరియల్ అందిస్తూ వస్తున్నామని తెలిపారు. ఇవేకాకుండా రాళ్లపల్లి పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాలకు నాలుగేళ్లుగా ఆటో పెట్టి మినరల్ వాటర్‌ను అందిస్తునట్లు తెలిపారు. ఆ తర్వాత దాతల ద్వారా కర్ణాటక రాష్ట్రం పావుగడ తాలూకా బార్డర్‌లో ఉన్న 8 ప్రభుత్వ పాఠశాలలు, గుడిబండ మండలంలో 22, మడకశిర మండలంలో 10 పాఠశాలలకు దాతల ద్వారా మినరల్ వాటర్ ప్లాంట్, ఆరో ప్లాంట్లు అందజేసినట్లు తెలిపారు. సుమారు రూ.17 లక్షల ఖర్చుతో రెండేళ్లుగా శంకర్ కంటి ఆసుపత్రి బెంగళూరు వారి సహకారంతో 10వేల మందికి కంటి పరీక్షలు, 5వేల మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయించినట్లు వివరించారు. రాళ్లపల్లి పంచాయతీలో 2వేల వరకూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నామన్నారు. రాళ్లపల్లి హైస్కూల్, కర్ణాటకలోని కన్నమేడి హైస్కూల్లో దాతల సహకారంతో రూ.2 లక్షలు వెచ్చించి శౌచాలయాల (మరుగుదొడ్లు)ను నిర్మించామన్నారు. నర్సింగ్, డిగ్రీ, ఇంటర్ విద్యార్థులకు ఆర్థికసాయం రూపంలో రూ.లక్షలను విరాళంగా అందజేశామన్నారు. నిరుపేదలైన వారికి బెంగళూరులోని వివిధ ఆస్పత్రిలో చికిత్సలు చేయించామన్నారు. రాళ్లపల్లి, శంకరగల్లు పంచాయతీల్లో క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో యువకులకు క్రికెట్, వాలీబాల్ కిట్లను అందించామన్నారు. 2022 నుంచి 2023 వరకూ అత్యధిక నీటి సమస్య ఉన్న కల్లురొప్పం, మైనగాలపల్లి, ఎన్ఆర్ఆర్.రోప్పం గ్రామాలకు రూ.లక్షలు వెచ్చించి వాటర్ ట్యాంకులను నిర్మించామన్నారు. ఇవేకాకుండా విద్యుత్ దీపాలకు అవసరమైన చోట, అత్యవసరమైన చోట రిపేరి, నూతన దీపాలను ఏర్పాటు చేశామన్నారు. ఉద్యోగావకాశాల కోసం ఎదురుచూస్తున్న యువకులకు స్కిల్ డెవలప్‌మెంట్, కెరియర్ గైడెన్స్ వంటి కార్యక్రమాలను నిర్వహించి బెంగళూరులో వివిధ సంస్థలకు సిఫారసు చేసి ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు వివరించారు. డిఆర్‌డిఎ సహకారంతో మహిళా విద్యార్థులకు తిరుపతిలో ఉచితంగా శిక్షణ ఇప్పించినట్లు తెలిపారు. గుడిబండ మండలంలో దాదాపు 12 అంగన్వాడీ కేంద్రాలకు విద్యార్థులు భోజన అవసరాల కోసం స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులను పంపిణీ చేశామన్నారు. ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం రోజు ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా బహుమతులను అందజేస్తున్నామన్నారు. ఇంజినీరింగ్ లాంటి వృత్తి విద్యార్థుల కోసం బెంగళూరులోని చాలా కళాశాలల యాజమాన్యాలతో మాట్లాడి సీట్లు ఇప్పించడమే కాకుండా ఫీజులు తగ్గించే ప్రయత్నంలో ట్రస్టు చేస్తోందన్నారు. వీటితోపాటు రాళ్లపల్లి సచివాలయం, గుడిబండ తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల్లో కూడా దాతల సహకారంతో ఆర్ఒ ప్లాంట్‌ను విరాళంగా అందజేసినట్లు వివరించారు.


విద్యార్థినులకు విద్యాసామగ్రి అందజేస్తున్న జ్ఞానవృక్ష ట్రస్టు సభ్యులు


టెంకాయ మొక్కలను అందజేస్తున్న జ్ఞానవృక్ష ట్రస్టు సభ్యులు



'జ్ఞానవృక్ష' సేవలు ఆదర్శనీయం
మహదేవప్ప, ఆర్ఎంపి వైద్యులు, కల్లురొప్పం,గుడిబండ మండలం

ఎంతోమంది నిరుపేద విద్యార్థులు, వృద్ధులకు జ్ఞానవృక్ష ఛారిటబుల్ ట్రస్టు అందిస్తున్న సేవలు ఆదర్శనీయం. మడకశిర నియోజకవర్గంలోని గుడిబండ మండలం మారుమూల గ్రామమైన మైనగానపల్లి గ్రామంలో పుట్టి ఇంజనీరింగ్ పూర్తి చేసి తన తండ్రి పాండురంగప్ప జ్ఞాపకార్థం వరప్రసాద్ తన స్నేహితులు, గ్రామ పెద్దల ప్రోత్బలంతో ట్రస్టు ఏర్పాటు చేసి సేవలు అందించడం అభినందించ విషయం. ముందు ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలి



సొంత ప్రాంత అభివృద్ధికి సేవలు
ఆనంద్ కస్యప్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, బెంగళూరు.

తండ్రి జ్ఞాపకార్థం వరప్రసాద్ జ్ఞానవృక్ష ఛారిటబుల్ ట్రస్టును స్థాపించి పుట్టిన గ్రామంలో సేవ చేయడం ఆదర్శణీయం. ట్రస్టు ద్వారా గ్రామం, పేదల అభివృద్ధే ధ్యేయంగా మడకశిర నియోజకవర్గంలోని ఎంతోమందికి వివిధ సేవలు అందించడం సంతోషకరం. వీటితోపాటు కంటి చూపులేని అభాగ్యులకు ఆపరేషన్లు చేయించి ఆదుకుంటూ ముందుకెళ్తున్న జ్ఞానవృక్ష ఛారిటబుల్ ట్రస్టు అధినేత మైనగానపల్లి వరప్రసాద్ సేవలు మున్ముందు ఇలానే కొనసాగించాలి.

సత్యసాయి జిల్లాగా కొత్త శకం

అటు పర్యాటక కేంద్రం.. ఇటు జిల్లా కేంద్రంగా గుర్తింపు

పర్యాటక కేంద్రంగా ఉన్న పుట్టపర్తి జిల్లా కేంద్రంగా రూపాంతరం చెందింది. ప్రపంచ గుర్తింపు పొందిన పుట్టపర్తిని జిల్లా కేంద్రంగా మార్చి మరింత గుర్తింపును తీసుకొచ్చారు. గత వైసిపి ప్రభుత్వం జిల్లాల పునర్ విభజనలో భాగంగా సత్యసాయి జిల్లా కేంద్రం పేరుతో పుట్టపర్తిని జిల్లా కేంద్రంగా మార్చారు. దీంతో 2022 ఏప్రిల్ 4వ తేదీ నుంచి పుట్టపర్తి కేంద్రంగా జిల్లా పరిపాలన సాగుతోంది. అధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా ఉన్న పుట్టపర్తి జిల్లా కేంద్రంగా మారి కొత్త శకాన్ని ప్రారంభించింది.


పుట్టపర్తిలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

పుట్టపర్తి కేంద్రంగా సత్యసాయి జిల్లా ఆవిష్కృతమైంది. గత వైసిపి ప్రభుత్వం 2022 ఏప్రిల్ ఈనెల 4వ తేదీన ఉగాది పండుగ రోజున కొత్త జిల్లాకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. జిల్లా కేంద్రం విషయంలో ఎటువంటి మార్పులు చేయకుండా రెవెన్యూ డివిజన్లలో స్వల్ప మార్పులతో ఈ నోటిపికేషన్ వెలువడింది. జిల్లా కేంద్రం ఏర్పాటు విషయంలో పెనుకొండ, హిందూపురం ప్రాంతంలో ఆ ప్రాంత ప్రజల నుంచి డిమాండ్లు విన్పించాయి. అయితే అప్పటి వైసిపి ప్రభుత్వం పుట్టపర్తి వైపే మొగ్గు చూపింది. రెవెన్యూ డివిజన్లలో మాత్రం ముందు నుంచే మార్పులు చేర్పులు చేస్తూనే వచ్చింది. మొదట ఇచ్చిన నోటిఫికేష్ కదిరి రెవెన్యూ డివిజన్ లేకుండా ధర్మవరం, పుట్టపర్తి, పెనుకొండ రెవెన్యూ డివిజన్లతో ఇచ్చారు. కదిరి నుంచి వ్యతిరేకత రావడంతో ధర్మవరం ఎత్తేసి కదిరి, పుట్టపర్తి, పెనుకొండ రెవెన్యూ డివిజన్లతో ఒక నోటిఫికేషన్ ఇచ్చారు. అయితే అభ్యంతరాల్లో అత్యధికంగా రెవెన్యూ డివిజన్ ధర్మవరం ఉంచాలన్న విజ్ఞప్తులు వచ్చాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తుది నోటపికేషన్ ధర్మవరం, పుట్టపర్తి, కదిరి, పెనుకొండ నాలుగు రెవెన్యూ డివిజన్లతో కొత్త జిల్లా ఏర్పాటు చేసింది. శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో 32 మండలాలు ఉన్నాయి. 8,925.65 చదరపు కిలోమీటర్ల వైశ్యాలంతో పుట్టపర్తి జిల్లా ఏర్పాటవనుంది. 17.22పైగా లక్షల జనాభా దీని పరిధిలో ఉండనుంది. ఉమ్మడి జిల్లా పరంగా తీసుకుంటే అనంతపురం జిల్లా పరిధిలో ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలు, సత్యసాయి జిల్లా పరిధిలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉంటాయి. శ్రీ సత్యసాయి జిల్లాలోకి పుట్టపర్తి, కదిరి, హిందూపురం, మడకశిర, పెనుకొండ, ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గాలు వస్తాయి.

సానుకూలతలు

అనంతపురం జిల్లా నుంచి విడిపోయి నూతంగా ఏర్పడిన సత్యసాయి జిల్లాకు కొన్ని సానుకూలతలు ,కొన్ని ప్రతికూలతలు ఉండనున్నాయి. సానుకూలతల్లో చూసినప్పుడు సత్యసాయి జిల్లానున్న ప్రాంతం ఇప్పుడిప్పుడు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంగానుంది. హిందూపురం ముందు నుంచి పారిశ్రామిక ప్రాంతంగానున్న విషయం తెలిసిందే. గడిచిన ఐదారేళ్లలో పెనుకొండ ప్రాంతంలో కియా కార్ల పరిశ్రమ వచ్చింది. దానికి అనుబంధంగా అనేక చిన్న పరిశ్రమలూ ఉన్నాయి. దీంతో ఇతర పరిశ్రమలు కూడా ఇటువైపు చూస్తున్నాయి. నాసిన్, బెల్ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. కర్నాటకకు సరిహద్దు కావడంతో ఐటి పరిశ్రమలు కూడా ఇటువైపు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో పారిశ్రామికంగా శ్రీసత్యసాయి జిల్లా అభివృద్ధి చెందేందుకు అనుకూలతలున్నాయి..

పారిశ్రామిక ప్రగతికి ఊతం

సత్యసాయి జిల్లా ఏర్పాటుతో పారిశ్రామిక ప్రగతికి కూడా ఊతం ఇచ్చినట్లు అయ్యింది. విశ్వనాగరిక నగరం బెంగళూరుకు కేవలం 154 కిలోమీటర్ల దూరంలోనే పుట్టపర్తి ఉంది. బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి అయితే 131 కిలోమీటర్ల దూరమే. ఇప్పటికే పుట్టపర్తిలో విమానాశ్రయం ఉంది. దీనివల్ల పారిశ్రామిక, పాలనాపరమైన కార్యకలాపాలు సులువుగా నిర్వహించుకోవచ్చు. పెనుకొండ సమీపంలోని కియా కార్ల కంపెనీ, కొడికొండ వద్ద ఏర్పాటైన లేపాక్షి నాలెడ్జ్ హబ్ ప్రాంతాలు కూడా పుట్టపర్తికి దగ్గరగానే ఉంటాయి. దీంతో కొడికొండ చెక్‌పోస్టు నుంచి కియా కంపెనీ వరకు పరిశ్రమలు వృద్ధి చెందడానికి, మిగిలిన ప్రాంతాల్లోనూ పరిశ్రమల స్థాపనకు సత్యసాయి జిల్లా దోహదం కానుంది.



పుట్టపర్తి గణేష్ సర్కిల్

సేద్యపు సిరులు..చారిత్రక వైభవాలు

సత్యసాయి జిల్లా పరిధిలో ఆయకట్టున్న చెరువులు సింహభాగం వస్తున్నాయి. బుక్కపట్నం చెరువు 2,971 ఎకరాలు, పరిగి చెరువు 2,851 ఎకరాలు, ధర్మవరం చెరువు 1,922 ఎకరాలు, కొట్నూరు చెరువు 1,508 ఎకరాలు, హిందూపురం చెరువు 1,130 ఎకరాలు, గొట్లూరు చెరువు 642 ఎకరాల ఆయకట్టు కలిగి ఉన్నాయి. యోగివేమన, చిత్రావతి, పెడబల్లి రిజర్వాయర్లు, హంద్రీ నీవా ప్రాజెక్టు పరిధిలోని గొల్లపల్లి, మారాల, చెర్లోపల్లి రిజర్వాయర్లు ఈ జిల్లా పరిధిలోకి వస్తున్నాయి. వీటితో పాటు చారిత్రక ప్రాంతాలైన పెనుకొండ, లేపాక్షి, హేమావతి, ఖాద్రీ లక్ష్మీనృసింహుని క్షేత్రం, తిమ్మమ్మమర్రిమాను వంటివి ఈ జిల్లాలో ఉంటాయి.

ప్రతికూలతలు

ఈ ప్రాంతానికి ప్రధానం అవరోధం సాగునీరు లేకపోవడం, నికరంగా సాగునీటిని అందించే ఒక్క ప్రాజెక్టూ ఈ ప్రాంతంలో లేదు. తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఉన్నా అత్యధికం ఉత్తర ప్రాంతానికే పరిమితమైంది. హంద్రీనీవా వచ్చినా ప్రధానమైన జలాశయాలు ఇక్కడే ఉన్నాయి. ఇక్కడికి కొంత వరకు దిగువకు వచ్చేందుకు వీలుంది. అయితే అక్కడ ప్రాజెక్టులు ఏవీ పెద్దవి లేవు. కదిరి, పుట్టపర్తి, మడకశిర వంటి అత్యంత వెనుకబడిన ప్రాంతాలున్నాయి. వర్షాధారంపైనే పంటలు అత్యధికంగా సాగవుతున్నాయి. వర్షాలతో పంటల్లేక వలసలు వెలుతున్న ప్రాంతాలు కూడా ఇవే అధికంగా ఉంటాయి. ఇవి ప్రధానంగా ప్రతికూలంశాల అంశాలుగా కన్పిస్తున్నాయి. అయితే జిల్లా ఏర్పాటు అయినప్పటి నుంచి పాలకులు, అధికారులు ఒక్కో సమస్య పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నారు.



పరిశ్రమల హబ్‌గా అగళి

విరివిగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి : ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

ప్రజాశక్తి-అగళి

అగలి మండలం.. ఉమ్మడి అనంతపురం జిల్లాకు మారుమూల ప్రాంతం. ఈ మండల పేరు చెబితేనే అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చివరి భాగంలో కర్ణాటక రాష్ట్రానికి ఆనుకుని ఈ మండలం ఉంటుంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే ఈ మండలం పేరు చాలామందికి తెలియదనే చెప్పాలి. ఈ మండలం ఆంధ్రరాష్ట్రంలో ఉన్నా.. కర్ణాటక రాష్ట్రం తుమకూరు జిల్లా సిరా తాలూకా మండలానికి అన్నిరకాలుగా పూర్తి వివరాలు.. పూర్తి వ్యవహారాలు భాగంగా ఉంటాయి. ఈ మండల ప్రజలు జిల్లాకు రావాలన్నా.. పోవాలన్నా.. ఒకరోజు పడుతుంది. సమయానికి సరిగ్గా బస్సులు ఉండవు.. ఇక రాజధానికి వెళ్లాలంటే దాదాపు రెండు రోజుల సమయం పడుతుంది. ఈ మండలానికి ఆఖరికి వర్షం రావాలన్న కర్ణాటక రాష్ట్రం వైపు నుంచి వస్తేనే వస్తుంది. ఇక్కడి రైతులు పండించే విత్తనాలు.. సరుకులు.. వాటి మార్కెట్లు పూర్తిగా పక్కనే ఆనుకుని ఉన్న కర్నాటక రాష్ట్రం తుమకూరు సిరా ప్రాంతానికి పోవాల్సిందే. ఈ మండలంలో ఎక్కువగా వేరుశనగ, పూలు, వక్క, తమలపాకు, పత్తి వంటి పంటలు పండిస్తారు. ఆయా పంటలను మార్కెట్‌కు తరలించాలన్నా కర్ణాటక రాష్ట్రం తుంకూరు జిల్లాకు పోవాల్సిందే. అలాంటి మండలం అభివృద్ధికి చాలా దూరంలో ఉందని చెప్పవచ్చు. ఇలాంటి మండలాన్ని అన్నికోణాల్లో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు సంకల్పించారు. ఎంతో మంది ఎమ్మెల్యేలు మారినా అగళి మండలం అభివృద్ధిని మాత్రం పట్టించుకోలేదన్న విషయాన్ని గ్రహించారు. ఈ నేపథ్యంలో వెనుకబడిన అగళి మండలానికి ఏదో ఒక పరిష్కారం కావాలని గట్టిగా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చారు. విషయం ఎన్నికల ముందే ఈ ప్రాంతం గురించి ఆలోచించారు. ఎన్నికల ముందు ప్రతి మండలాన్ని తిరిగారు. అందులో అగళి మండలం చాలా వెనుకబడి ఉండటంతో ఈ మండలంలో ఉన్న హెచ్‌డి హళ్లి పంచాయతీలో ఎక్కువగా డి.పట్టా భూములు ఉండటం గమణించారు. ఈ భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే నియోజకవర్గంలోని యువత, నిరుద్యోగలకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని గ్రహించారు. ఇందులో భాగంగా ఇక్కడ ఉన్న దాదాపు 3200 ఎకరాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఇప్పటికే వలసలు వెళ్లిన వారిని సైతం తిరిగి తీసుకురావచ్చని చంద్రబాబుతో చర్చించినట్లు తెలుస్తోంది. ఇందుకు చంద్రబాబు సైతం సానుకులంగా స్పందించి రెండోనెలల్లోనే



ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు (పాతచిత్రం)

మడకశిర నియోజకవర్గానికి పెన్షన్ల పంపిణీకి వచ్చారు. సిఎం పర్యటన సందర్భంలో ఈ డీ.పట్టా భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. దీంతోపాటు త్వరలో ఈ మండలంలో ఉండే చెరువులకు కృష్ణాజలాల తీసుకురానున్నట్లు తెలిపారు. నీరు తెచ్చిన వెంటనే 3వేల ఎకరాల్లో పరిశ్రమ ఏర్పాటు చేసి తీరుతానని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు శపథం చేశారు. అంతేగాకుండా అగలి మండలంలోని కోడిపంచి, కోడిపల్లి పంచాయతీల్లో తాగునీటి సమస్య, వీధిదీపాలు, మురికి కాలువల ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తాను తీసుకున్ని నిర్ణయంలో భాగంగా తన ఎమ్మెల్యే 2వ నెల జీతం అగళి మండలం కోడిపల్లి పంచాయతీకి ఉచితంగా ఇస్తానని మాట ఇచ్చారు. వీటితోఆపటు అగళి మండలంలోని 13 పంచాయతీల్లో ఉండే గ్రామాల తాగునీటి సమస్య పూర్తిగా పరిష్కరిస్తామని తెలిపారు. ముఖ్యంగా మండలంలోని 13 పంచాయతీల్లో పరిధిలో ఉండే ఎస్సీ కాలనీలకు తాగునీరు, మురికి కాలువల నిర్మాణం, వీధిలైట్లు, పరిశుభ్రత, ఇల్లు లేని వారికి ఇళ్లు, ఇంటింటికీ కొళాయిలు ఏర్పాటు చేసి ఆదర్శం మండలంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఇకపోతే ప్రభుత్వం అందించే పథకాలన్నీ అర్హులకే అందేలా చూడాలని మండల కన్వీనర్ కుమార్‌స్వామి, జడ్పీటిసికి సూచించారు. గ్రామాల్లో ఎలాంటి ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి చేయాలని తనొక్కడిని అనుకుంటే సరిపోదని, మనందరి శ్రమ అవసరమని చెప్పిన ఆయన మాటలను చూస్తే అభివృద్ధిపై ఎమ్మెల్యే రాజు ఎంత ధృడ నిశ్చయంతో ఉన్నారనే విషయం స్పష్టంగా తెలిసిపోతుంది. ఈ మండలంలో ఒక్కపైసా కూడా ఎవరికీ లంచం ఇవ్వకుండా పనులు చేస్తూ ఇవ్వాలని చేసి చూపించాలని తెలిపారు. మండల అభివృద్ధి విషయంలో పార్టీలో కూడా ఎలాంటి విభేదాలు ఉండకూడదని గట్టిగా హెచ్చరించారు. ఏమైనా సమస్య ఉంటే నెరవేర్చాలని అది మీ చేత కాకపోతే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.


ప్రజాశక్తి కి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
నిజాలను నిర్భయంగా ప్రజల ముందు ఉంచుతూ, ఎప్పటి కప్పుడు తాజా వార్తలను ప్రజలకు అందిస్తూ, కార్మిక, కర్షకుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం సందర్భంగా మండల ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక శుభాకాంక్షలు...
డాక్టర్ శ్రీనివాసమూర్తి
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి
మడకశిర నియోజకవర్గం,
సత్యసాయి జిల్లా.


ప్రజాశక్తి కి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
ప్రజాశక్తి దిన దినాభివృద్ధి చెందుతూ ప్రతి అక్షరం ప్రజల పక్షంగా నిలుస్తూ ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగెత్తి చాటుతూ... 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ప్రజలకు, రైతు సోదరులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, శుభాకాంక్షలు...
కొంకల్లు క్రిష్ణమూర్తి
రిటైర్డ్ డాక్టర్, టిడిపి డాక్టర్ సెల్ తాలూకా అధ్యక్షులు
మడకశిర నియోజకవర్గం, సత్యసాయి జిల్లా.


ప్రజాశక్తి
44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
43 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 44వ సంవత్సరంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తికి, పాఠకులకు అభిమానులకు శుభాకాంక్షలు
నవీన్ కుమార్ టీమ్
పసిఫిక్ గ్రానైట్స్
పి.బ్యాడిగెర, అగలి, మడకశిర.


ప్రజాశక్తి కి
44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజాశక్తి దినపత్రిక ప్రతి అక్షరం ప్రజా పక్షాన నిలుస్తూ, నిజాలను నిర్భయంగా వెలికితీసి దిన దినాభివృద్ధి చెందుతూ నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభవేళ ఇవే మా శుభాకాంక్షలు... గుడిబండ మండలంలోని తెలుగుదేశం, జనసేన, బి.జె.పి నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు, అనధికారులకు, పేరు పేరునా అభినందనలు తెలియజేస్తూ
రాజు
టిడిపి యువ నాయకుడు,
కె.ఎన్.పల్లి గ్రామం,
గుడిబండ మండలం.
చిత్తయ్య
టిడిపి యువ నాయకుడు,
హెచ్. గొల్లహట్టి గ్రామం,
గుడిబండ మండలం.


44వ ప్రజాశక్తికి వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షరమే ఆయుధంగా ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజా అభిప్రాయాలను ప్రచురిస్తూ 43 వసంతాలు పూర్తి చేసుకొని 44వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభసందర్భంగా ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
సెంట్ ఫ్యాక్టరీ
H.D హల్లి, అగలి, మడకశిర.


ప్రజాశక్తికి
44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు...
రాజేంద్రనాథ్
పిడి ఉపాధి
నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతూ అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందుతూ నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుటుంటున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ... మడకశిర నియోజకవర్గ ప్రజలకు ఉపాధి కూలీలకు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ప్రజాశక్తి 44 వార్షికోత్సవ శుభాకాంక్షలు...
లక్ష్మి నారాయణ, ఎ.పి.డి,
ఉపాధి హామి పథకం,
మడకశిర నియోజకవర్గం